

డైనమిక్ జనం వాయిస్
తెలుగు దినపత్రిక
RNI NO:TGTEL/26/A0383
WWW.JANAMVOICE.COM

పైన ఉన్న క్యూ.ఆర్ కోడ్ ను స్కాన్ చేసి "జనం వాయిస్" దినపత్రిక ను చదవండి.

తెలంగాణ బుధవారం 16-09-2026 సంపుటి: 01 సంచిక : 243 పేజీలు : 12

## టెక్నాలజీ ఎఫెక్ట్

**45 ఏళ్లనాటి దొంగను పట్టించిన 80ం ఏఐ ట్రెండ్.**

సోషల్ మీడియాలోని ఏఐ ఫొటో ట్రెండ్‌తో పాత కేసు ఛేదన.
45 ఏళ్ల క్రితం ఉజ్జయినిలో బంగారు నెక్లెస్ చోరీ.
80ల ట్రెండ్ ఫొటోను పోస్ట్ చేయడంతో దొరికిపోయిన మహిళ.
ఫొటో చూసి గుర్తుపట్టి పోలీసులకు సమాచారం ఇచ్చిన బాధితుడు.
విచారణలో నేరం అంగీకరించడంతో ముగిసిన కేసు.

2



## ఆళ్ల నాని హఠాన్మరణంపై ముఖ్యమంత్రి చంద్రబాబు స్పందన

మాజీ డిప్యూటీ సీఎం ఆళ్ల నాని గుండెపోటుతో కన్నుమూత.
ఆయన మృతిపై సీఎం చంద్రబాబు తీవ్ర దిగ్భ్రాంతి.
56 ఏళ్లకే గుండెపోటుతో మరణించడం బాధాకరమన్న సీఎం.
ఆళ్ల నాని కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపిన చంద్రబాబు.
విశాఖలో గుండెపోటుతో కన్నుమూసిన ఆళ్ల నాని.

2



## ఫ్రిజ్ పేలి నలుగురు మహిళలు మృతి

కర్ణాటకలోని బెళగావిలో ఘోర ప్రమాదం.
రిఫ్రిజిరేటర్ పేలి ఒకే కుటుంబానికి చెందిన నలుగురు మృతి.



2

# ఎర్రవల్లి పసుపు నీళ్ల వివాదం.

### నిందితులను అరెస్ట్ చేయొద్దన్న హైకోర్టు

*ఎర్రవల్లి కేసులో నిందితుల అరెస్టుపై హైకోర్టు బ్రేక్.*
*నిందితులకు నోటీసులు ఇచ్చి దర్యాప్తు చేయాలని ఆదేశం.*
*ఏడేళ్లలోపు శిక్ష వర్తించే కేసులపై పోలీసులను నిలదీసిన కోర్టు.*
*సుప్రీంకోర్టు మార్గదర్శకాలు పాటించాలని స్పష్టీకరణ.*
*అరెస్టులపై పోలీసుల తీరును తప్పుబట్టిన హైకోర్టు.*



2 లో

**జనం వాయిస్, డెస్క్, సెప్టెంబర్ 15:**
ఎర్రవల్లి పసుపు నీళ్ల వివాదంలో తెలంగాణ ప్రభుత్వానికి హైకోర్టులో ఎదురుదెబ్బ తగిలింది. ఈ కేసులో నిందితులను వెంటనే అరెస్టు చేయొద్దని ధర్మాసనం ఆదేశించింది. కేవలం నోటీసులు ఇచ్చి దర్యాప్తు కొనసాగించాలని ద

# కొండా సురేఖ బర్తరఫ్ బాధాకరమే

### మహేశ్ గౌడ్ కీలక వ్యాఖ్యలు

పార్టీ క్రమశిక్షణ ఉల్లంఘనతోనే ఏఐసీసీ చర్య తీసుకుందని వెల్లడి.
పార్టీ హద్దులు దాటితే ఎవరిపైనైనా చర్యలు తప్పవని స్పష్టీకరణ.
సీఎం రేవంత్‌రెడ్డితో తనకు ఎలాంటి విభేదాలు లేవని వ్యాఖ్య.
ప్రభుత్వం, పార్టీని సమన్వయంతో ముందుకు తీసుకెళ్తున్నామని వెల్లడి.
పార్టీ సమస్యలను అంతర్గత వేదికల్లోనే చర్చించాలని సూచన.





**జనం వాయిస్, డెస్క్, సెప్టెంబర్ 15:**
కొండా సురేఖను మంత్రి పదవి నుంచి బర్తరఫ్ చేయడం బాధాకరమేనని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ అన్నారు. అయితే పార్టీ క్రమశిక్షణను ఉల్లంఘించినందుకే ఏఐసీసీ ఈ నిర్ణయం తీసుకుందని స్పష్టం చేశారు. పార్టీ నిర్దేశించిన హద్దులు దాటితే ఎంతటివారిపైనైనా చర్యలు తప్పవని తేల్చిచెప్పారు. హైదరాబాద్‌లో మంగళవారం మీడియాతో చిట్‌చాట్ సందర్భంగా మహేశ్‌కుమార్ గౌడ్ పార్టీ అంతర్గత వ్యవహారాలు, ఇటీవలి పరిణామాలపై మాట్లాడారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి,

2

## దేశం నుంచి ఆశించడమే కాదు..

# సేవ చేయండి

### జెన్ జెడ్, జెన్ ఆల్ఫాకు నిర్మల సీతారామన్

దేశం కోసం ఏం చేయగలరో యువత ఆలోచించాలన్న నిర్మలా సీతారామన్.
యువత నాయకత్వం చేపట్టి దేశానికి తొలి ప్రాధాన్యం ఇవ్వాలన్న కేంద్రమంత్రి.
ప్రపంచ అనిశ్చితిలోనూ భారత్ 7.8 శాతం వృద్ధి సాధించిందని వ్యాఖ్య.
తమిళనాడులో గ్లోబల్ కంపెనీలతో ఉపాధి అవకాశాలు పుష్కలమన్న మంత్రి.



**జనం వాయిస్, డెస్క్, సెప్టెంబర్ 15:**
దేశం నుంచి మనం ఏం ఆశించాలనే దానికంటే, దేశానికి మనం ఏం చేయగలమనే అంశంపైనే యువత ప్రధానంగా దృష్టి సారించాలని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ పిలుపునిచ్చారు. యువత ఆకాంక్షలను వినడానికి దేశం సిద్ధంగా ఉందని, అయితే అదే సమయంలో వారు తమ పౌర బాధ్యతలను కూడా చిత్తశుద్ధితో నిర్వర్తించాలని ఆమె సూచించారు. మంగళవారం చెన్నైలోని డాక్టర్ ఎంజీఆర్ ఎడ్యుకేషనల్ అండ్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ 36వ స్నాతకోత్సవంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. "యువత నాయకత్వం బాధ్యతలు చేపట్టాలి. దేశ హితానికే ప్రథమ ప్రాధాన్యతనివ్వాలి. దేశం సురక్షితంగా, పటిష్ఠంగా ఉన్నప్పుడే మనకు నివసించడానికి ఒక ప్రశాంతమైన ఆవాసం ఉంటుంది. మన మాతృభూమిని ఎన్నటికీ వదులుకోకూడదు" అని నిర్మల సీతారామన్ పేర్కొన్నారు. రష్యా-ఉక్రెయిన్ యుద్ధం, మధ్యప్రాచ్యంలో - మిగతా 2 లో...

## ఉద్యోగులతో పెట్టుకుంటున్నారు..

# కాంగ్రెస్ ఓటమి ఖాయం: కవిత

ఉద్యోగులతో విభేదించిన ప్రభుత్వాలు మళ్లీ అధికారంలోకి రాలేదని కవిత వ్యాఖ్య.
కాంగ్రెస్ ప్రభుత్వం ఓడిపోవడం ఖాయమని విమర్శలు.
ఉద్యోగులు, ఉపాధ్యాయులను ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తోందని ఆరోపణ.
630 మండలాలకు 8 మంది పర్మినెంట్ ఎంఈవోలే ఉన్నారని విమర్శ.
పీఆర్సీ, డీఏలపై ప్రభుత్వం స్పందించడం లేదని ఆరోపణ.

2



## మావోయిస్టు డివిజన్ కమిటీ సభ్యురాలు

# నక్కా సుశీల లొంగుబాటు



నిజామాబాద్ సీపీ ముందు లొంగిపోయిన నక్కా సుశీల.
తెలంగాణలో మావోయిస్టులు పూర్తిగా దెబ్బతిన్నారన్న పోలీసు అధికారులు.
మరో ముగ్గురు తెలంగాణ నేతలే అజ్ఞాతంలో ఉన్నారని వెల్లడి.

2

## తెలుగు రాష్ట్రాలకు కేంద్రం భారీ కానుక..

# అదనంగా 5 లక్షల ఇళ్లు మంజూరు



ఆంధ్రప్రదేశ్‌కు 3 లక్షల ఇళ్ల కేటాయింపు.
తెలంగాణకు 2 లక్షల ఇళ్లు.
ఇళ్లు లేని నిరుపేద కుటుంబాలకు ప్రయోజనం.
గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో అర్హులకు ఇళ్ల నిర్మాణానికి అవకాశం.
త్వరలో జిల్లాల వారీగా లబ్ధిదారుల ఎంపిక.

# టెక్నాలజీ ఎఫెక్ట్

**జనం వాయిస్, డెస్క్, సెప్టెంబర్ 15:**

సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న ఒక సరదా ట్రెండ్, ఏకంగా 45 ఏళ్ల నాటి చోరీ కేసును ఛేదించడానికి దోహదపడింది. మధ్యప్రదేశ్‌లోని ఉజ్జయినిలో చోటుచేసుకున్న ఈ విచిత్ర సంఘటన అందరినీ విస్మయానికి గురిచేస్తోంది. దశాబ్దాల క్రితం నేరానికి పాల్పడి తప్పించుకు తిరుగుతున్న ఒక మహిళ, కృత్రిమ మేధ (ఏఐ) సృష్టించిన ఫొటో కారణంగా ఎట్టకేలకు పోలీసులకు చిక్కింది. సుమారు 45 ఏళ్ల క్రితం, అంటే 1980ల ఆరంభంలో ఉజ్జయినిలోని ఒక నగల దుకాణంలోకి వెళ్లిన ఓ యువతి, బంగారు గొలుసును దొంగిలించి పరారైంది. అప్పట్లో పోలీసులు ఎంత ప్రయత్నించినా ఆమె ఆచూకీ లభించలేదు. దీంతో ఆమె తన పేరును మార్చుకుని, కొత్త గుర్తింపుతో మరో ప్రాంతంలో జీవించడం మొదలుపెట్టింది. ఇటీవల సోషల్ మీడియాలో '1980ల నాటి ఫొటో' ట్రెండ్ బాగా ప్రాచుర్యం పొందింది. నెటిజన్లు ఏఐ సాయంతో తాము ఆ కాలంలో ఎలా ఉండేవారమో తెలిపే ఫొటోలను ఇన్‌స్టాగ్రామ్, ఫేస్‌బుక్ వంటి వేదికల్లో పోస్ట్ చేస్తున్నారు. ఈ క్రమంలో, దశాబ్దాల క్రితం చోరీకి పాల్పడిన ఆ మహిళ కూడా సరదాగా తన ఏఐ ఫొటోను సామాజిక మాధ్యమాల్లో పంచుకుంది. ఆ పోస్ట్ యాదృచ్ఛికంగా సదరు నగల దుకాణం యజమాని కంటపడింది. ఆ ఫొటోలోని ముఖకవళికలను గమనించిన ఆయన, 45 ఏళ్ల క్రితం తన దుకాణంలో చోరీ చేసిన యువతిగా ఆమెను గుర్తుపట్టారు. వెంటనే ఆయన పోలీసులకు సమాచారం అందించగా, రంగంలోకి దిగిన అధికారులు విచారణ చేపట్టి సదరు మహిళను అదుపులోకి తీసుకున్నారు. పోలీసుల విచారణలో ఆమె తన నేరాన్ని అంగీకరించింది. ఇలా ఒక సరదా కోసం మొదలైన సోషల్ మీడియా ట్రెండ్, ఊహించని రీతిలో దశాబ్దాల నాటి కేసును పరిష్కరించడం విశేషం.

# ఎర్రవల్లి పసుపు నీళ్ల వివాదం.

మొదటి పేజీ తరువాయి..

పోలీసులకు స్పష్టం చేసింది. ఏడేళ్లలోపు శిక్ష పడే సెక్షన్ల కింద కేసులు నమోదైనప్పుడు నిందితులను ఎలా అరెస్టు చేస్తారని హైకోర్టు ప్రశ్నించింది. ఈ విషయంలో సుప్రీంకోర్టు మార్గదర్శకాలు స్పష్టంగా ఉన్నాయని గుర్తుచేసింది. వాటిని పక్కనపెట్టి అరెస్టులకు ఎలా వెళతారని పోలీసుల తీరుపై అసంతృప్తి వ్యక్తం చేసింది. నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించవద్దని హెచ్చరించింది. మాజీ సీఎం కేసీఆర్ ఫామ్‌హౌస్ ఉన్న ఎర్రవల్లి ప్రాంతంలో కాంగ్రెస్ నిర్వహించిన నిరసన కార్యక్రమం తర్వాత ఈ వివాదం మొదలైంది. నిరసన జరిగిన ప్రాంతాన్ని బీఆర్ఎస్ కార్యకర్తలు పసుపు నీళ్లతో శుద్ధి చేశారు. ఈ ఘటన రాష్ట్ర రాజకీయాల్లో తీవ్ర చర్చకు దారితీసింది. ఈ వ్యవహారంపై కాంగ్రెస్ నేతలు, స్థానికుల ఫిర్యాదులతో పోలీసులు కేసు నమోదు చేశారు. వివిధ సెక్షన్ల కింద కేసులు పెట్టారు. నిందితులను అరెస్టు చేసేందుకు పోలీసులు ప్రయత్నించడంతో వారిలో కొందరు హైకోర్టును ఆశ్రయించారు. ఈ పిటిషన్‌పై మంగళవారం విచారణ జరిపిన ధర్మాసనం.. నిందితుల అరెస్టుపై స్పష్టమైన ఆదేశాలు ఇచ్చింది. తదుపరి చర్యలను నిబంధనలకు అనుగుణంగా చేపట్టాలని పోలీసులను ఆదేశించింది.

## దేశం నుంచి ఆశించడమే కాదు..

# సేవ చేయండి

మొదటి పేజీ తరువాయి..

నెలకొన్న అశాంతి వంటి ప్రపంచ పరిణామాలను ప్రస్తావిస్తూ, దేశ భద్రత, స్థిరత్వం యొక్క ఆవశ్యకతను ఆమె ఈ సందర్భంగా నొక్కిచెప్పారు. ప్రపంచవ్యాప్తంగా ఆర్థిక అనిశ్చితి నెలకొన్నప్పటికీ, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో భారత్ స్థూల ఆర్థిక స్థిరత్వాన్ని కాపాడుకుంటూ 7.8 శాతం వృద్ధి రేటును సాధించిందని ఆమె కొనియాడారు. తమిళనాడు రాష్ట్రం పారిశ్రామిక, సాంకేతిక రంగాలలో హబ్‌గా విరాజిల్లుతోందని, ముఖ్యంగా శ్రీపెరంబుదూర్-ఒరగడమ్ కారిడార్ ఆటోమొబైల్, స్మార్ట్‌ఫోన్ల ఎగుమతుల అంతర్జాతీయ కేంద్రంగా నిలుస్తోందని తెలిపారు. కోయంబత్తూరు, మధురై వంటి నగరాల్లోని గ్లోబల్ కేపబిలిటీ సెంటర్లు (జీసీసీలు) వేలాది మందికి ఉపాధి కల్పిస్తున్నాయని ఆమె వివరించారు. ఉద్యోగినులను ప్రోత్సహించేందుకు వీలుగా ప్రతి జిల్లాలో వర్కింగ్ విమెన్స్ హాస్టళ్లను ఏర్పాటు చేసేందుకు బడ్జెట్‌లో ప్రత్యేక నిధులను కేటాయించినట్లు ఆమె గుర్తుచేశారు. ఈ సందర్భంగా 'తిరుక్కురళ్'లోని సూక్తులను ఉటంకిస్తూ, పట్టభద్రులు అహంకారాన్ని వీడి వినయంతో మెలగాలని, జీవితంలో ఎదురయ్యే సవాళ్లను ధైర్యంగా ఎదుర్కోవాలని ఆమె హితవు పలికారు.



# కొండా సురేఖ బర్తరఫ్ బాధాకరమే

మొదటి పేజీ తరువాయి..

తనకు మధ్య ఎలాంటి విభేదాలు లేవని స్పష్టం చేశారు. ప్రభుత్వాన్ని, పార్టీని సమన్వయంతో ముందుకు తీసుకెళుతున్నామని తెలిపారు. "పార్టీ క్రమశిక్షణే అత్యంత ప్రధానం. ఏఐసీసీ నిర్దేశించిన హద్దులు, పార్టీ లైన్ దాటితే చర్యలు తప్పవు" అని మహేశ్‌కుమార్ గౌడ్ అన్నారు. పార్టీలో ఏమైనా సమస్యలు ఉంటే అంతర్గత వేదికలపై చర్చించుకోవాలని సూచించారు. విషయాలను బహిరంగంగా మాట్లాడి క్రమశిక్షణ ఉల్లంఘిస్తే అధిష్ఠానం ఉపేక్షించదని స్పష్టం చేశారు. రేవంత్‌రెడ్డితో కలిసి ప్రజా సంక్షేమం విస్తరణ, తెలంగాణలో కాంగ్రెస్‌ను మరింత బలోపేతం చేయడమే తమ లక్ష్యమని మహేశ్‌కుమార్ గౌడ్ చెప్పారు. తమ మధ్య గ్యాప్ ఉందంటూ జరుగుతున్న ప్రచారాన్ని ఎవరూ నమ్మొద్దని కోరారు. కాంగ్రెస్ కార్యకర్తల కష్టంతోనే తెలంగాణలో పార్టీ అధికారంలోకి వచ్చిందని ఆయన పేర్కొన్నారు. సాధారణ కార్యకర్తలకు సైతం పార్టీలో కీలక పదవులు దక్కుతున్నాయని చెప్పారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నామని తెలిపారు. పార్టీ కోసం కష్టపడుతున్న ప్రతి ఒక్కరినీ గుర్తిస్తామని మహేశ్‌కుమార్ గౌడ్ అన్నారు. పార్టీ ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని నేతలు, కార్యకర్తలు క్రమశిక్షణతో పనిచేయాలని సూచించారు.





# ఆళ్ల నాని హఠాన్మరణంపై ముఖ్యమంత్రి చంద్రబాబు స్పందన

**జనం వాయిస్, డెస్క్, సెప్టెంబర్ 15:**



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ఉప ముఖ్యమంత్రి, టీడీపీ నేత ఆళ్ల నాని (కాళీ కృష్ణ శ్రీనివాస్) అకాల మరణం పట్ల ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. కేవలం 56 సంవత్సరాల వయసులోనే గుండెపోటుతో ఆళ్ల నాని దూరమవడం తనను తీవ్రంగా కలచివేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఆయన కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ మేరకు చంద్రబాబు సోషల్ మీడియా వేదికగా తన సంతాప సందేశాన్ని పంచుకున్నారు. ఆళ్ల నాని గారి ఆత్మకు శాంతిని చేకూర్చాలని ఆ భగవంతుడిని కోరుకుంటున్నానని తన పోస్టులో పేర్కొన్నారు. కాగా, ఆళ్ల నాని ఇవాళ విశాఖపట్నంలో గుండెపోటుకు గురై హఠాత్తుగా కన్నుమూసిన విషయం తెలిసిందే. ఆయన మృతి వార్త తెలియగానే రాజకీయ వర్గాల్లో విషాదం నెలకొంది. పలువురు రాజకీయ నాయకులు ఆయన మరణం పట్ల సంతాపం ప్రకటిస్తూ, ఆయన కుటుంబానికి సానుభూతి తెలియజేస్తున్నారు. సౌమ్యుడు, వివాదరహితుడైన నేతగా ఆళ్ల నానికి గుర్తింపు ఉంది.

# ఫ్రిజ్ పేలి నలుగురు మహిళలు మృతి

**జనం వాయిస్, డెస్క్, సెప్టెంబర్ 15:**

కర్ణాటకలో విషాద ఘటన చోటుచేసుకుంది. బెళగావి జిల్లాలోని ఒక ఇంట్లో రిఫ్రిజిరేటర్ పేలడంతో ఒకే కుటుంబానికి చెందిన నలుగురు వ్యక్తులు దుర్మరణం చెందారు. మరో ఇద్దరు తీవ్ర గాయాలతో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. మంగళవారం తెల్లవారుజామున ఈ దుర్ఘటన చోటుచేసుకుంది. బెళగావి నగరంలోని సెంట్రల్ బస్ స్టాండ్ సమీపంలో గల చవత్ గల్లీలో రాజారాం కుటుంబం నివసిస్తోంది. మంగళవారం తెల్లవారుజామున కుటుంబ సభ్యులందరూ గాఢ నిద్రలో ఉన్న సమయంలో ఇంట్లోని రిఫ్రిజిరేటర్ ఒక్కసారిగా భారీ శబ్దంతో పేలింది. ఈ పేలుడు ధాటికి ఒక్కసారిగా మంటలు చెలరేగడంతో ఇంట్లో నిద్రిస్తున్న వారిలో నలుగురు మహిళలు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. మృతులను శారద (50), ఆమె కుమార్తెలు ప్రియ, గంగతో పాటు భారతి అనే మహిళగా గుర్తించారు. వీరంతా మంటల్లో చిక్కుకుని సజీవ దహనమయ్యారు. ఈ ప్రమాదంలో రాజారాంతో పాటు రోహన్ అనే బాలుడికి తీవ్ర గాయాలయ్యాయి. ప్రమాదంలో గాయపడిన వారి శరీరాలు 60 శాతానికి పైగా కాలిపోయినట్లు అధికారులు వెల్లడించారు. సమాచారం అందుకున్న పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది వెంటనే ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. క్షతగాత్రులను హుటాహుటిన చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం వారి పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. ప్రమాదానికి గల కచ్చితమైన కారణాలను అన్వేషిస్తున్నారు. ఈ విషాద ఘటనతో స్థానికంగా విషాద ఛాయలు అలుముకున్నాయి. కాగా, ఆ ఫ్రిజ్ కొత్తదని తెలుస్తోంది.

## ఉద్యోగులతో పెట్టుకుంటున్నారు..

# కాంగ్రెస్ ఓటమి ఖాయం: కవిత

**జనం వాయిస్, డెస్క్, సెప్టెంబర్ 15:**

ఉద్యోగులు, ఉపాధ్యాయులతో పెట్టుకున్న ప్రభుత్వాలు మళ్లీ అధికారంలోకి వచ్చిన దాఖలాలు లేవని తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత అన్నారు. ఉద్యోగులు, ఉపాధ్యాయుల సమస్యలపై హైదరాబాద్ బాగ్ లింగంపల్లిలో మంగళవారం నిర్వహించిన సదస్సులో ఆమె మాట్లాడారు. ఉద్యోగులు, ఉపాధ్యాయులను కాంగ్రెస్ ప్రభుత్వం తీవ్రంగా ఇబ్బందులకు గురిచేస్తోందని ఆరోపించారు. వారిని చిన్నచూపు చూస్తూ నిర్లక్ష్యం చేస్తోందని మండిపడ్డారు. ఈసారి ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వం ఓడిపోవడం ఖాయమని వ్యాఖ్యానించారు. తాము అధికారంలోకి వస్తే ప్రభుత్వ ఉద్యోగులను రాష్ట్ర అభివృద్ధిలో కీలక భాగస్వాములుగా చూస్తామని కవిత చెప్పారు. ఉద్యోగులను గౌరవించేలా, వారు సంతోషంగా పనిచేసేలా తమ ప్రభుత్వం విధానాలు రూపొందిస్తుందని తెలిపారు. తెలంగాణ ఉద్యమ సమయంలో ఉపాధ్యాయులు ఉద్యోగం కన్నా ఉద్యమానికే ప్రాధాన్యం ఇచ్చి పోరాడారని కవిత గుర్తు చేశారు. రాష్ట్రంలో 630 మండలాలకు కేవలం ఎనిమిది మంది పర్మినెంట్ మండల విద్యాధికారులు (ఎంఈవోలు) ఉండటం విద్యా వ్యవస్థపై ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనమని విమర్శించారు. ఉచిత, నాణ్యమైన విద్య అందాలంటే బలమైన యంత్రాంగం అవసరమని అన్నారు. విద్యార్థుల వివరాలు, రిపోర్టుల పేరుతో ఉపాధ్యాయులను బోధనకు దూరం చేస్తున్నారని ఆరోపించారు. ఒక్క ఉపాధ్యాయుడితో నడుస్తున్న పాఠశాలల్లో పరిస్థితి మరింత దారుణంగా ఉందన్నారు. ఉద్యోగుల సహకారం లేకుండా ప్రభుత్వం ఏ కార్యక్రమాన్నీ సమర్థంగా అమలు చేయలేదని కవిత అన్నారు. రాష్ట్రంలో సంక్షేమ పథకాల అమలు కూడా ఆశించిన స్థాయిలో లేదని విమర్శించారు. మైకుల ముందు ఎన్ని గొప్పలు చెప్పినా పెన్షన్లు, యూరియా, రైతులకు విద్యుత్ అందించడంలో ప్రభుత్వం విఫలమైందని ఆరోపించారు. ఎన్నికల ముందు పీఆర్సీ, డీఏలు ఇస్తామని హామీ ఇచ్చిన ప్రభుత్వం ఇప్పటివరకు వాటిపై స్పందించలేదని అన్నారు.




## తెలుగు రాష్ట్రాలకు కేంద్రం భారీ కానుక..

# అదనంగా 5 లక్షల ఇళ్లు మంజూరు



**జనం వాయిస్, డెస్క్, సెప్టెంబర్ 15:**

ఇళ్లు లేని నిరుపేద కుటుంబాలకు కేంద్ర ప్రభుత్వం గుడ్‌న్యూస్ చెప్పింది. ప్రధానమంత్రి ఆవాస్ యోజన (పీఎంఏవై) కింద తెలుగు రాష్ట్రాలకు అదనంగా మరో 5 లక్షల ఇళ్లను మంజూరు చేసింది. ఇప్పటికే కేటాయించిన ఇళ్లకు అదనంగా ఈ ఇళ్లను అందించనుంది. ఇందులో ఆంధ్రప్రదేశ్‌కు 3 లక్షలు, తెలంగాణకు 2 లక్షల ఇళ్లు కేటాయించింది. ఈ నిర్ణయంతో రెండు రాష్ట్రాల్లోని ఇళ్లు లేని పేద కుటుంబాలకు ప్రయోజనం కలగనుంది. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో అర్హత ఉన్న కుటుంబాలు సొంతింటి నిర్మాణానికి కేంద్రం అందించే సాయాన్ని పొందే అవకాశం ఉంటుంది. ఇప్పటికే తెలుగు రాష్ట్రాలకు ప్రధానమంత్రి ఆవాస్ యోజన కింద భారీగా ఇళ్లను కేటాయించిన కేంద్రం.. తాజాగా మరో 5 లక్షల ఇళ్లకు ఆమోదం తెలిపింది. కొత్త కేటాయింపులతో మరింత మంది నిరుపేద కుటుంబాలకు సొంతింటి కల నెరవేరే అవకాశం ఉంది. త్వరలో జిల్లాల వారీగా లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ ప్రారంభం కానుంది. అర్హతలు, ఎంపిక విధానం, లబ్ధిదారుల జాబితాకు సంబంధించిన వివరాలను సంబంధిత అధికారులు వెల్లడించనున్నారు. అర్హత ఉన్న కుటుంబాలు ప్రభుత్వ ప్రకటనలపై దృష్టి పెట్టాలని అధికారులు సూచిస్తున్నారు.

## మావోయిస్టు డివిజన్ కమిటీ సభ్యురాలు

# నక్కా సుశీల రాణి లొంగుబాటు

**జనం వాయిస్, డెస్క్, సెప్టెంబర్ 15:**

దశాబ్దాలుగా వామపక్ష తీవ్రవాదంలో అత్యంత కీలక పాత్ర పోషించిన సీనియర్ నాయకురాలు, డివిజన్ కమిటీ సభ్యురాలు నక్కా సుశీల రాణి (అలియాస్ లత/లలిత/రేలా/జ్యోతి) లొంగిపోయారు. నిజామాబాద్ సీపీ సాయిచైతన్య ఎదుట ఆమె మంగళవారం అధికారికంగా లొంగిపోయారు. సుశీల సరెండర్‌తో మావోయిస్టుల పునర్నిర్మాణ సామర్థ్యం పూర్తిగా దెబ్బతిన్నదని, ఇది రాష్ట్రంలో వామపక్ష తీవ్రవాద పతనానికి ముగింపు దశగా నిలిచిందని పోలీసులు అభివర్ణించారు. ఈ చారిత్రాత్మక పరిణామంతో 2026 సంవత్సరం తెలంగాణ పోలీసు శాఖ పోరాటంలో ఒక కీలక మలుపుగా మారింది. స్పెషల్ ఇంటెలిజెన్స్ బ్రాంచ్ (ఎస్ఐబీ), గ్రేహౌండ్స్, జిల్లా పోలీసుల సమన్వయంతో సాగించిన వ్యూహాత్మక చర్యల వల్ల ఈ ఏడాది ఇప్పటి వరకు రికార్డు స్థాయిలో మొత్తం 266 మంది అజ్ఞాత మావోలు హింసామార్గాన్ని వీడి లొంగిపోయారు. ఈ ఏడాది లొంగిపోయిన వారిలో ముగ్గురు కేంద్ర కమిటీ సభ్యులు, 12 మంది రాష్ట్ర కమిటీ సభ్యులు, ఒక ప్రాంతీయ కమిటీ సభ్యుడు, 25 మంది డివిజనల్ కమిటీ కార్యదర్శులు/సభ్యులు ఉన్నారని పోలీసులు తెలిపారు. వీరితో పాటు 94 మంది ఏరియా కమిటీ సభ్యులు, 131 మంది సాధారణ మావోయిస్టులు లొంగిపోవడంతో పార్టీ నెట్‌వర్క్ అగ్రస్థాయి నుంచి క్షేత్రస్థాయి వరకు పూర్తిగా ఛిన్నాభిన్నమైందని వెల్లడించారు. ప్రస్తుతం తెలంగాణకు చెంది బయటి రాష్ట్రాల్లో పనిచేస్తున్న ముప్పాళ్ల లక్ష్మణ్‌రావు (గణపతి), జడె రత్నబాయి (సుజాత), వార్త శేఖర్ (మంగు) అనే ముగ్గురు నేతలు మాత్రమే అజ్ఞాతంలో మిగిలారని పోలీసులు ధ్రువీకరించారు. సుశీల రాణి లొంగుబాటుతో మావోయిస్టు పార్టీ పూర్తిగా బలహీన పడిందని... అజ్ఞాతంలో ఉన్న మిగిలిన వారందరూ తెలంగాణ ప్రభుత్వం అందిస్తున్న లొంగుబాటు, పునరావాస విధానాన్ని ఉపయోగించుకుని సాధారణ జనజీవన స్రవంతిలో కలవాలని పోలీసు శాఖ విజ్ఞప్తి చేసింది.



డైనమిక్ జనంవాయిస్ NEWS
తెలుగు దినపత్రిక
నిజం మా మాట | న్యాయం మా ధ్యేయం | ప్రజల కోసం మా ప్రయాణం
PRGI NO: TGTEL/26/A0383

# సింగరేణి కార్మికుల 'సొంతింటి' కలకు అసెంబ్లీ వేదికగా అడుగు.

- కార్మికుల డిమాండ్‌ను అసెంబ్లీలో ప్రస్తావించనున్న రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్.
- చొరవను స్వాగతించిన సీఐటీయూ.
- ఎమ్మెల్యేకు ప్రత్యేక అభినందనలు: తుమ్మల రాజారెడ్డి.




**జనం వాయిస్, గోదావరిఖని, సెప్టెంబర్ 15:** సింగరేణి కార్మికుల దశాబ్దాల స్వప్నమైన 'సొంతింటి సహకారం' పథకానికి అసెంబ్లీ వేదికగా మరోసారి బలమైన ప్రస్తావన రానుంది. కార్మికుల సమస్యను శాసనసభలో ప్రస్తావించేందుకు ముందుకు వచ్చిన రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్‌ను సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ (సీఐటీయూ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తుమ్మల రాజారెడ్డి ప్రత్యేకంగా అభినందించారు. సీఐటీయూ గత ఐదేళ్లుగా సింగరేణి కార్మికులకు సొంత ఇళ్ల నిర్మాణానికి సహకారం అందించాలనే డిమాండ్‌తో నిరంతర పోరాటం చేస్తోందని తుమ్మల రాజారెడ్డి తెలిపారు. కార్మికుల వినతిని ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడంతో పాటు అసెంబ్లీలో ప్రస్తావించేందుకు చొరవ చూపడం అభినందనీయమన్నారు.

### యాజమాన్యంపై ఆర్థిక భారం లేకుండానే..

సొంతింటి పథకం అమలైతే సింగరేణి యాజమాన్యంపై అదనపు ఆర్థిక భారం పడకుండా కార్మికులకు ప్రయోజనం కల్పించే విధంగా ప్రతిపాదన రూపొందించినట్లు సీఐటీయూ నాయకులు తెలిపారు. క్వార్టర్లు లేని కార్మికులకు లభించే హెచ్‌ఆర్‌ఏను, రాష్ట్ర ప్రభుత్వం అందించే వడ్డీలేని రుణ సహాయంతో అనుసంధానం చేసి సొంత ఇల్లు నిర్మించుకునే అవకాశం కల్పించవచ్చని పేర్కొన్నారు.

### ప్రభుత్వానికీ ప్రయోజనమే..

కార్మికులు సొంత ఇళ్ల నిర్మాణానికి ముందుకు వస్తే రిజిస్ట్రేషన్లు, విద్యుత్ కనెక్షన్లు, మున్సిపల్ పన్నులు తదితర రూపాల్లో ప్రభుత్వానికి కూడా ఆదాయం సమకూరుతుందని తుమ్మల రాజారెడ్డి తెలిపారు. అంతేకాకుండా కార్మికులు సింగరేణి ప్రాంతాల్లోనే స్థిర నివాసం ఏర్పరచుకోవడం వల్ల స్థానిక వ్యాపారాలు, పట్టణాల అభివృద్ధికి ఊతం లభిస్తుందని అన్నారు.

### హామీ అమలుకు ముందడుగు

అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీల్లో కార్మికుల సంక్షేమానికి సంబంధించిన అంశాలు ఉన్నాయని, అందులో సింగరేణి కార్మికుల సొంతింటి కలను సాకారం చేసే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని తుమ్మల రాజారెడ్డి కోరారు. ఈ అంశాన్ని అసెంబ్లీలో ప్రస్తావించేందుకు ముందుకు వచ్చిన ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్‌కు కార్మికుల తరఫున కృతజ్ఞతలు తెలిపారు. కార్మికుల సమస్యలపై అసెంబ్లీలో గళమెత్తుతున్న ఎమ్మెల్యేకు సింగరేణి కార్మికుల మద్దతు ఉంటుందని సీఐటీయూ నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు కుంట ప్రవీణ్‌కుమార్, వంగల శివరాంరెడ్డి, అంబాల శ్రీనివాస్, తోట నరహరిరావు, సోమారపు వెంకన్న, ఎద్దు కుమార్, ఎస్‌కే గౌస్, శ్రీహరి, ఎడ్ల వెంకటేష్, సురేష్, వినేష్, అహ్మద్ పాషా, గుగులోత్ రామకృష్ణ, కొమ్మ రమేష్, జంగ సమ్మయ్య, బుద్ధర్తి సంతోష్, తుమ్మ లక్ష్మణ్, కుమారస్వామి, బుర్ర శ్రీనివాస్, పోతు నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలి

## మంత్రి వివేక్ వెంకటస్వామి

**జనం వాయిస్, మంచిర్యాల, సెప్టెంబర్ 15:** మంచిర్యాల జిల్లా చెన్నూరు పట్టణంలోని పుష్కర ఘాట్ అభివృద్ధి పనులకు కార్మిక, మైనింగ్ శాఖ మంత్రి డా. జి. వివేక్ వెంకటస్వామి, జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్‌తో కలిసి భూమి పూజ నిర్వహించారు. రాబోయే పుష్కరాలను దృష్టిలో ఉంచుకుని పనులను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. భక్తులు, ప్రజలకు ఇబ్బందులు లేకుండా మౌలిక వసతులు, మెరుగైన సౌకర్యాలు కల్పించాలని సూచించారు. కార్యక్రమంలో అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులు, కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.



# 17 అడుగులు లేకున్నా నీటి తరలింపు!

- ఎమ్మెల్యే మాటకూ విలువ లేదా..?
- దేవాదుల అధికారులపై సర్పంచ్ ఫైర్..

**జనం వాయిస్, శాయంపేట, సెప్టెంబరు 15:** శాయంపేట మండలం జోగంపల్లి చలివాగు ప్రాజెక్టులో నీటిమట్టం తగ్గుతున్నా దేవాదుల ఎత్తిపోతల అధికారులు మోటార్లు నడుపుతూ నీటిని తరలించడంపై జోగంపల్లి సర్పంచ్ మారబోయిన ప్రభాకర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ మేరకు మంగళవారం రైతులతో కలిసి ప్రాజెక్టును పరిశీలించిన ఆయన అధికారుల తీరుపై మండిపడ్డారు. 17 అడుగుల నీటిమట్టం తప్పనిసరిగా కొనసాగించాల్సి ఉండగా.. బొందలు తేలే స్థాయికి నీటిమట్టం పడిపోయినా నీటిని తరలించడం ఏమిటని ప్రశ్నించారు. గతంలో ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు సూచనలతో పంప్‌హౌస్‌ను నిలిపివేసినా అధికారులు మళ్లీ మోటార్లు నడుపుతున్నారని ఆరోపించారు. రైతుల సాగునీటి ప్రయోజనాలను దెబ్బతీసేలా వ్యవహరిస్తే చూస్తూ ఊరుకోబోమని హెచ్చరించారు. 17 అడుగుల నీటిని నిల్వ ఉంచిన తర్వాత అదనపు నీటిని మాత్రమే తరలించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతులు లక్కం రాంబాబు, కవటం ప్రభాకర్, నర్సయ్య, కర్ణాకర్, స్వర్గం ప్రభాకర్, రవి, సదానందం, బిక్షపతి నరేష్, వైకుంఠం తదితరులు పాల్గొన్నారు.



# చింతకుంట కెనాల్‌లో నీరు విడుదల చేయాలి.

## నిమజ్జన ఏర్పాట్లకు ఇబ్బందులు లేకుండా చూడాలి: కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్.

**జనం వాయిస్, కరీంనగర్, సెప్టెంబర్ 15:** వినాయక నిమజ్జనానికి చింతకుంట కెనాల్‌లో నీటిని విడుదల చేయాలని మాజీ మంత్రి, కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ ప్రభుత్వాన్ని కోరారు. మంగళవారం బీఆర్ఎస్ నాయకులతో కలిసి చింతకుంట కెనాల్ వద్ద నిమజ్జన ప్రాంతాన్ని పరిశీలించారు. ఎస్సారెస్పీ నుంచి నీటి విడుదల లేకపోవడంతో నిమజ్జనానికి ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉందన్నారు. దాదాపు 700 నుండి 800 విగ్రహాలు ఇక్కడ నిమజ్జనం చేసే అవకాశం ఉందన్నారు. నీటి విడుదల కోసం అక్కడి నుంచే ఎస్సారెస్పీ సీఈ సుమతితో ఫోన్‌లో మాట్లాడారు. కనీసం 1500 వందల క్యూసెక్కుల నీటిని విడుదల చేసి అడ్డుకట్ట వేయడం ద్వారా 10--12 అడుగుల మేర నీటిని నిల్వ చేయవచ్చని సూచించారు.

### రెండు, మూడు రోజుల్లో నీరు విడుదల చేయాలి.

ప్రతి ఏడాది మాదిరిగానే ఈసారి కూడా కరీంనగర్‌లో వినాయక నిమజ్జనాలు అంగరంగ వైభవంగా



నిర్వహిస్తామన్నారు. చింతకుంట, కొత్తపల్లి, మానకొండూరు నిమజ్జన పాయింట్లను ఏర్పాటు చేయాలని కోరారు. రెండు, మూడు రోజుల్లో నీటిని విడుదల చేస్తే ఏర్పాట్లు పూర్తి చేసుకునే అవకాశం ఉంటుందన్నారు. నిమజ్జన సమయంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా ప్రభుత్వం



చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నగర బీఆర్ఎస్ అధ్యక్షుడు చల్ల హరిశంకర్, మాజీ వైస్ ఎంపీపీ తిరుపతి నాయక్, కార్పొరేటర్ గడ్డి ప్రదీప్, పలువురు మాజీ కార్పొరేటర్లు, నాయకులు, డివిజన్ వాసులు, మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

# ఎస్సీ వసతి గృహాన్ని సురక్షిత భవనానికి తరలించాలి

- ఎంఆర్పిఎస్ జాతీయ కార్యదర్శి గుగ్గిళ్ల పీరయ్య.

**కురవి, సెప్టెంబర్ 15 (జనం వాయిస్):** మహబూబాబాద్ జిల్లా కురవి మండల కేంద్రంలోని ఎస్సీ బాలికల వసతి గృహం పాత పెంకుటింట్లో కొనసాగుతుండటంపై దళిత నాయకులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. భవనం శిథిలావస్థకు చేరుకున్న నేపథ్యంలో విద్యార్థినుల భద్రత, ఆరోగ్యంపై అధికారులు తక్షణమే స్పందించి సురక్షిత భవనానికి తరలించాలని ఎంఆర్పిఎస్ జాతీయ కార్యదర్శి గుగ్గిళ్ల పీరయ్య డిమాండ్ చేశారు. మంగళవారం సాంఘిక సంక్షేమ శాఖ జిల్లా అధికారి శ్రీనివాస్‌రావుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. వసతి గృహంలో మరుగుదొడ్లు, స్నానపు గదులు, తాగునీరు, విద్యుత్, పడకలు, పరిశుభ్రత, భద్రత తదితర మౌలిక వసతులను అధికారులు ప్రత్యేకంగా తనిఖీ చేయాలని కోరారు. భవనానికి తక్షణమే సాంకేతిక తనిఖీ నిర్వహించి, ప్రమాదకరంగా ఉన్నట్లు తేలితే విద్యార్థినులను అన్ని సౌకర్యాలు కలిగిన సురక్షిత ప్రత్యామ్నాయ భవనానికి వెంటనే తరలించాలని డిమాండ్ చేశారు. అలాగే నూతన సొంత ఎస్సీ బాలికల వసతి గృహ భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేసి, పనులను నిర్దిష్ట కాలపరిమితిలో ప్రారంభించాలని కోరారు. విద్యార్థినుల భద్రత, ఆరోగ్యం విషయంలో అధికారులు నిర్లక్ష్యం చేయకుండా నిరంతర పర్యవేక్షణ చేపట్టాలని, సమస్య పరిష్కారం కాకపోతే ఆందోళనలు, ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో దళిత రత్న దైద భద్రయ్య, కురవి మేజర్ గ్రామ పంచాయతీ వార్డు సభ్యులు మాజీ వార్డు సభ్యుడు ఇరుగు వెంకన్న, సావిత్రిబాయి పూలే అవార్డు గ్రహీత కిన్నెర మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.




# నినాదాలకే పరిమితమైన బిజెపి

- ఐలమ్మను మహిళా లు స్పూర్తిగా తీసుకోవాలి.
- పోరాటాల ద్వారానే ప్రభుత్వం మెడలు వంచాలి.
- ఐద్వా జాతీయ కార్యదర్శి కనినిక గోష్.

**సెప్టెంబర్ 15 జనం వాయిస్ పాలకుర్తి:** సబ్కా సాత్ సబ్ నినాదాలకి బిజెపి పరిమితమైందని పోరాటాల ద్వారానే ప్రభుత్వం మెడలు వంచాలని ఐద్వా జాతీయ కార్యదర్శి కనినిక గోష్ అన్నారు. మంగళవారం పాలకుర్తి నియోజకవర్గ కేంద్రంలో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాలను పురస్కరించుకొని వీరవానితుల స్ఫూర్తి యాత్ర పాలకుర్తిలో ప్రారంభ సందర్భంగా వీరనారి ఐలమ్మ కాంస్య విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు, అనంతరం ఏర్పాటు చేసిన సభకు ఐద్వా జిల్లా కార్యదర్శి ఎండి షబానా అధ్యక్షత వహించగా. ముఖ్యఅతిథిగా కనినిక గోష్, జాతీయ ఉపాధ్యక్షురాలు ఎస్ పుణ్యావతితో కలిసి వారు మాట్లాడుతూ 1946 సంవత్సరం నుండి 1951 సంవత్సరం వరకు ఐదు సంవత్సరాల పాటు సాగిన సమరం మొదటి భూస్వాములు దొరలు జాగిన్దారులు నైజాంతో జరిగిన పోరాటం తర్వాత యూనియన్ సైన్యాలతో కొనసాగిందన్నారు, కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చాక మహిళలపై అత్యాచారాలు, దాడులు అణిచివేత పెరగాయని నాటి నైజాం కు నేటి బిజెపి ప్రభుత్వానికి తేడా ఏం లేదన్నారు, అప్పటి హైదరాబాద్ రాజ్యంలోని తెలంగాణ రైతాంగం తిరుగుబాటు చేశారని కులమత ప్రాంతంగా భేదాలు లేకుండా ఆ పోరాటంలో




ప్రజలు భాగస్వాములు అయ్యారని పోరాట ఫలితంగా హైదరాబాద్ సంస్థానం భారతదేశంలో సెప్టెంబర్ 17న విలీనమైందన్నారు, చాకలి ఐలమ్మ పోరాటంతో ఉద్యమం మొదలై దొడ్డి కొమురయ్య అమరత్వంతో నైజాం రాజ్యం అంత అగ్గి రగులుకుందని, విసునూరు రాపాక రామచంద్ర రెడ్డి ని గడగడ లాడించిన ఐలమ్మ, మల్లు స్వరాజ్యం స్ఫూర్తితో నేటి బిజెపి ప్రభుత్వం పైన మహిళలు ఉద్యమించవలసిన అవసరం ఏర్పడిందని వారు అన్నారు.

### సాయిధ పోరాటంలో ఆర్‌ఎస్ఎస్ బిజెపి పాత్ర సున్నా ఐద్వ రాష్ట్ర కార్యదర్శి మల్లు లక్ష్మి

తెలంగాణ రైతాంగ తిరుగుబాటులో ఆర్ఎస్ఎస్ బిజెపి పాత్ర లేదని ఐద్వ రాష్ట్ర కార్యదర్శి మల్లు లక్ష్మి అన్నారు, హిందూ మహాసభ నాయకులు భూస్వాములకే వంత పాడారని. సాయిదా రైతాంగ పోరాటాన్ని హిందూ ముస్లింల మధ్య పోరుగా చిత్రీకరిస్తున్నారని, ఇది వారి వంకర బుద్ధికి నిదర్శనమని, ఉద్యమం దొరలు భూస్వామునకు జాబిందార్లకు వ్యతిరేకంగా రైతులు సబ్బండ వర్గాలు జరిగిన ఉద్యమాన్ని హిందూ దొరలు హిందూ ప్రజలను పిప్పి చేశారని, ముస్లిం రాజైన నిజాం హిందూదళల దోపిడీకి అండగా నిలబడాలని,




ఈ వాస్తవాన్ని మరిపించి ఎన్నో ముస్లిం తగాదాగా చిత్రీకరించడం అంటే దొరల దోపిడీకి కొమ్ము కాయడమేనని, ప్రజా పోరాటాన్ని అవమానించడం రాజకీయ లబ్ధి కోసం బిజెపి చేస్తున్న వక్రీకరణ కుట్రను తిప్పికొట్టాలని వారు పిలుపునిచ్చారులిఈ కార్యక్రమంలో ఐద్వారా రాష్ట్ర అధ్యక్షురాలు అరుణ జ్యోతి, టి జ్యోతి, రాష్ట్ర సహాయ కార్యదర్శి బుగ్గవేటి సరళ, కే ఆశలత, నలిగంటి రత్నమాల, రాష్ట్ర కోశాధికారి మాచర్ల భారతి, బత్తుల హైమావతి, జిల్లా అధ్యక్షురాలు ఇవి అహల్య, మోకు భవాని, సంపూర్ణ, వెన్నెల, లక్ష్మి, పద్మ, ప్రజా సంఘాల నాయకులు చిట్యాల సోమన్న, మాచర్ల సారయ్య, సోమసత్యం, మాసంపల్లి నాగయ్య, ఏదునూరి మదార్, సోమ అశోక్ బాబు, ముస్కు ఇంద్రారెడ్డి, ఎండి శంషుద్దీన్, మంజుల, సంధ్యారాణి, పద్మ, మంగమ్మ తదితరులు పాల్గొన్నారు.

# గణేష్ ఉత్సవాల్లో డీజేల వినియోగంపై నిషేధం

## నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు: మందమర్రి పోలీసులు

**జనం వాయిస్, మందమర్రి, సెప్టెంబర్ 15:** గణేష్ నవరాత్రి ఉత్సవాలు, నిమజ్జన ఊరేగింపులను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు మందమర్రి పోలీసులు డి జె, సౌండ్ సిస్టమ్ ఆపరేటర్లతో అవగాహన, హెచ్చరిక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ నరేష్ మాట్లాడుతూ శబ్ద కాలుష్యంతో వృద్ధులు, విద్యార్థులు, రోగులకు ఇబ్బందులు కలగకుండా ఉత్సవాల్లో డీజే సౌండ్ సిస్టమ్‌ల వినియోగాన్ని నిషేధించినట్లు తెలిపారు. ముందస్తు చర్యల్లో భాగంగా ఆపరేటర్లను ఎం ఆర్ ఓ ఎదుట బి ఎల్ ఎస్ ఎస్ నిబంధనల ప్రకారం బైండ్‌ఓవర్ చేశారు. నిబంధనలు ఉల్లంఘిస్తే పరికరాలు సీజ్ చేసి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.




# పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసిన వరంగల్ రూరల్ పంచాయతీరాజ్ నూతన ఈఈ సురేష్..

**సెప్టెంబర్ 15 జనం వాయిస్ పాలకుర్తి:** ఇటీవల వరంగల్ రూరల్ పంచాయతీరాజ్ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ ( బాధ్యతలు స్వీకరించిన సురేష్ నేడు పాలకుర్తి మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పాలకుర్తి శాసన సభ్యురాలు మామిడాల యశస్విని రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి నూతన బాధ్యతలు స్వీకరించిన ఈఈ సురేష్ గారికి శుభాకాంక్షలు తెలియజేసి, పాలకుర్తి నియోజకవర్గంలో పంచాయతీరాజ్ శాఖ పరిధిలో చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై చర్చించారు. గ్రామీణ ప్రాంతాల్లో రోడ్లు, సీసీ రోడ్లు, డ్రైనేజీలు, పంచాయతీ భవనాలు, మౌలిక సదుపాయాల అభివృద్ధి పనులు వేగవంతంగా పూర్తి అయ్యేలా ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు ప్రజలకు త్వరితగతిన చేరేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఎమ్మెల్యే కోరారు. ప్రజా లిపాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసిన వరంగల్ రూరల్



పంచాయతీరాజ్ నూతన ఈఈ సురేష్.. ఇటీవల వరంగల్ రూరల్ పంచాయతీరాజ్ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ (జుజు)గా బాధ్యతలు స్వీకరించిన సురేష్ నేడు పాలకుర్తి మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పాలకుర్తి శాసన సభ్యురాలు మామిడాల యశస్విని రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి నూతన బాధ్యతలు స్వీకరించిన ఈఈ సురేష్ శుభాకాంక్షలు తెలియజేసి, పాలకుర్తి నియోజకవర్గంలో పంచాయతీరాజ్ శాఖ పరిధిలో చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై చర్చించారు. గ్రామీణ ప్రాంతాల్లో రోడ్లు, సీసీ రోడ్లు, డ్రైనేజీలు, పంచాయతీ భవనాలు, మౌలిక సదుపాయాల అభివృద్ధి పనులు వేగవంతంగా పూర్తి అయ్యేలా ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు ప్రజలకు త్వరితగతిన చేరేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఎమ్మెల్యే కోరారు. ప్రజా సమస్యల పరిష్కారంలో స్పందనతో వ్యవహరించి, పెండింగ్‌లో ఉన్న పనులను ప్రాధాన్యతతో పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. పూర్తి చేయాలని అధికారులకు సూచించారు.

# పాలకుర్తి సీఐ భారత్ సుమన్ పుష్పగుచ్ఛం అందజేసిన పాలకుర్తి ఎలక్ట్రాన్ మీడియా


**సెప్టెంబర్ 15 జనం వాయిస్ పాలకుర్తి:**
పాలకుర్తి మండల కేంద్రంలో నూతనంగా వచ్చిన సర్కిల్ ఇన్స్పెక్టర్ భరత్ సుమన్ ని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేసిన పాలకుర్తి ఎలక్ట్రానిక్ మీడియా రిపోర్టర్లు ఎండి పాషా, కొండపర్తి విష్ణుమూర్తి, గజ్జిరాజు, భూమ రుషి, అబ్బోజు యాకస్వామి.




# పార్టీ ఆదేశాల ఉల్లంఘన.. ఇద్దరు కాంగ్రెస్ నాయకులపై సస్పెన్షన్

- సస్పెండ్ చేసిన వ్యక్తిని పార్టీలో చేర్చుకోవడంపై చర్యలు.
- ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆదేశాల మేరకు నిర్ణయం.
- కురవి మండల అధ్యక్షులు బాలగాని శ్రీనివాస్ గౌడ్.

**కురవి, సెప్టెంబర్ 15 (జనం వాయిస్) :**
మహబూబాబాద్ జిల్లా కురవి మండలం నేరడ గ్రామానికి చెందిన మదూరి వీరభద్రంను గ్రామపంచాయతీ ఎన్నికల సమయంలో పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడ్డారనే కారణంతో కాంగ్రెస్ పార్టీ నుంచి సస్పెండ్ చేసినట్లు పార్టీ నాయకులు తెలిపారు. అయితే పార్టీ నుంచి సస్పెండ్ అయిన వీరభద్రంను పార్టీ ఆదేశాలను ధిక్కరిస్తూ, ఎమ్మెల్యేకు తెలియకుండా రుద్రారపు శ్రీనివాస్, చందు నాగన్నలు కండువా కప్పి తిరిగి పార్టీలో చేర్చుకున్నారని ఆరోపించారు. ఈ వ్యవహారాన్ని పార్టీ అధిష్ఠానం దృష్టికి తీసుకెళ్లిన అనంతరం, ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ జాటోత్ రాంచంద్రు నాయక్ ఆదేశాల మేరకు క్రమశిక్షణ చర్యల కింద రుద్రారపు శ్రీనివాస్, చందు నాగన్నలను కాంగ్రెస్ పార్టీ నుంచి సస్పెండ్ చేసినట్లు పేర్కొన్నారు. ఈ మేరకు కాంగ్రెస్ పార్టీ కురవి మండల అధ్యక్షులు బాలగాని శ్రీనివాస్ గౌడ్, ఉపాధ్యక్షులు పొంగాల జనార్ధన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శులు మాలోత్ అంగ్యా నాయక్, కార్యదర్శులు, కార్యవర్గ సభ్యులు, సమన్వయ కమిటీ సభ్యులు మంగళవారం ఏకగ్రీవంగా ప్రకటన విడుదల చేశారు. పార్టీ క్రమశిక్షణకు విరుద్ధంగా వ్యవహరించే వారిపై కఠిన చర్యలు తప్పవని, పార్టీ నిర్ణయాలు, ఆదేశాలను ప్రతి కార్యకర్త, నాయకుడు తప్పనిసరిగా పాటించాలని నాయకులు స్పష్టం చేశారు.




# కాలేరు వెంకన్నను పరామర్శించిన సమ్మిగౌడ్

**మహబూబాబాద్, సెప్టెంబర్ 15 (జనం వాయిస్):**
ఇటీవల అస్వస్థతకు గురై ఆస్పత్రిలో చికిత్స పొంది డిశ్చార్జ్ అయిన తాళ్లపూసపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కాలేరు వెంకన్నను కేసముద్రం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సమ్మిగౌడ్ ఆదివారం పరామర్శించారు. ఆస్పత్రి నుంచి డిశ్చార్జ్ అయి ఇంటికి చేరుకున్న విషయం గ్రామ పార్టీ అధ్యక్షులు, కాంగ్రెస్ నాయకుల ద్వారా తెలుసుకున్న సమ్మిగౌడ్ వెంటనే వెంకన్న నివాసానికి వెళ్లి ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వెంకన్నకు కాంగ్రెస్ పార్టీ పూర్తి అండగా ఉంటుందని ధైర్యం చెప్పారు. ఆయన త్వరగా పూర్తిగా కోలుకుని ఆరోగ్యంతో తిరిగి ప్రజల్లోకి రావాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నట్లు సమ్మిగౌడ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు నరేటి కొమురయ్య, ఉపాధ్యక్షులు బండారు సత్తయ్య, కార్యదర్శి శీలం యాకన్న, రాచర్ల రాములు, పేటేరు వెంకన్న, బోయిని ఉప్పలయ్య, కాలేరు రామ్మూర్తి, కొనతం శ్రీనివాస్, బండి అశోక్, దొంతరాబోయిన రమేష్, మంద కొమరయ్య, బత్తుల రమేష్, భారతల రవి, కంద నాగన్న, కందే నాగేష్, గౌండ్ల కళ్యాణ్, అల్లాడి వెంకన్న, సోమరాపు హైదర్, నాగుల వెంకన్న, రాచర్ల నిరంజన్, గౌండ్యాల శ్రీనివాస్, గొడిశాల చిరంజీవి, బత్తుల వీరన్న, తీగల దశరథం, ఉమయ్య, నరేటి మల్లేష్, వల్లాల రాజేందర్, శ్రావణ్, కందుకూరి రాంబాబు, కోమీరా ప్రశాంత్, బూరుగడ్డ యాకన్న, రాచర్ల ప్రభాకర్, కాలేరు అవినాష్ తదితర కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.



# గణేష్ నిమజ్జనంపై పోలీసుల కట్టుదిట్టమైన చర్యలు.

డీజే నిర్వాహకులకు బైండోవర్.

నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తప్పవు.

ముత్తారం ఎస్సై రవి కుమార్ హెచ్చరిక.

**జనం వాయిస్, ముత్తారం, సెప్టెంబర్ 15:**
గణేష్ నిమజ్జన కార్యక్రమాలను ప్రశాంతంగా, ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా నిర్వహించేందుకు ముత్తారం మండల పోలీసులు ముందస్తు చర్యలు చేపట్టారు. నిమజ్జన ఊరేగింపుల్లో శాంతిభద్రతలకు ఎలాంటి విఘాతం కలగకుండా పలు నిబంధనలను అమలు చేస్తున్నారు. ఇందులో భాగంగా మండల పరిధిలోని డీజే నిర్వాహకులను ముత్తారం ఎస్సై రవికుమార్ బైండోవర్ చేశారు. గణేష్ నిమజ్జన ఊరేగింపుల సమయంలో డీజే సౌండ్ సిస్టమ్స్ వినియోగించరాదని స్పష్టంగా ఆదేశించారు. పోలీసుల సూచనలను ధిక్కరించి నిబంధనలు ఉల్లంఘిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. నిమజ్జన వేడుకల్లో పాల్గొనే గణేష్ మండపాల నిర్వాహకులు, యువత మరియు ప్రజలు పోలీసులకు సహకరించాలని సూచించారు. శాంతియుత వాతావరణంలో భక్తిశ్రద్ధలతో గణేష్ నిమజ్జన కార్యక్రమాలను నిర్వహించుకోవాలని పోలీసులు కోరారు. ప్రజల భద్రతే ప్రధాన లక్ష్యంగా పోలీస్ శాఖ అన్ని ముందస్తు చర్యలు చేపడుతోందని ఎస్సై రవి కుమార్ తెలిపారు.




# కురవి మండల సమాఖ్య అధ్యక్ష ఎన్నికపై వివాదం!

- రహస్య బ్యాలెట్‌కు బదులు బహిరంగ ఓటింగ్.. బలవంతపు సంతకాల ఆరోపణలు.
- ఎన్నిక రద్దు చేసి మళ్లీ రహస్య బ్యాలెట్‌తో నిర్వహించాలని సభ్యుల డిమాండ్.



**కురవి, సెప్టెంబర్ 15 (జనం వాయిస్):**
మహబూబాబాద్ జిల్లా కురవి మండల సమాఖ్య అధ్యక్ష ఎన్నికల ప్రక్రియపై వివాదం నెలకొంది. ఎన్నిక నిబంధనలకు అనుగుణంగా, పారదర్శకంగా జరగలేదని ఆరోపిస్తూ మండల సమాఖ్యకు చెందిన పలువురు సభ్యులు కురవి మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ బానోత్ లక్ష్మి రాజు నాయక్ కు వినతిపత్రం సమర్పించారు.

**రహస్య ఓటింగ్‌కు బదులు బహిరంగ ఓటింగ్?**
అధ్యక్ష ఎన్నికలో సభ్యులు తమ ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకునేలా రహస్య బ్యాలెట్ విధానం పాటించాల్సిన చోట బహిరంగంగా ఓటింగ్ నిర్వహించారని సభ్యులు ఆరోపించారు. దీంతో సభ్యులపై ఒత్తిడి ఏర్పడే అవకాశం ఉందని, ఎన్నికల నిష్పక్షపాతత్వంపై అనుమానాలు తలెత్తుతున్నాయని పేర్కొన్నారు.

**బలవంతంగా సంతకాలు తీసుకున్నారా?**
ప్రస్తుతం ఎన్నికైన అభ్యర్థికి మద్దతుగా పలువురు సభ్యుల నుంచి వారి స్వచ్ఛంద సమ్మతి లేకుండా సంతకాలు తీసుకున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఒత్తిడిలో సంతకాలు తీసుకున్నామని కొందరు సభ్యులు అధికారులకు అభ్యంతరాలు తెలియజేస్తున్నారని వినతిపత్రంలో పేర్కొన్నారు. ఈ అంశంపై సమగ్ర విచారణ జరిపి వాస్తవాలను వెలుగులోకి తేవాలని కోరారు.

**13 ఏళ్లుగా అదే నాయకత్వం?**
ప్రస్తుతం ఎన్నికైన అధ్యక్షురాలు సుమారు 13 సంవత్సరాలుగా అదే నాయకత్వ పదవిలో కొనసాగుతున్నారని సభ్యులు పేర్కొన్నారు. ఒకే వ్యక్తి ఇంతకాలం పదవిలో కొనసాగడం వల్ల ఇతర అర్హత కలిగిన మహిళలకు నాయకత్వ అవకాశాలు దక్కకుండా పోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.

**నివాస అర్హతపై కూడా పరిశీలనకు డిమాండ్**
ఎన్నికైన అధ్యక్షురాలు సంబంధిత గ్రామంలో నివసించడం లేదనే ఆరోపణల నేపథ్యంలో ఆమె నివాస అర్హత, ఎన్నికకు సంబంధించిన అర్హతలు, పదవీకాలం తదితర అంశాలను రాజుకా్రా నిబంధనలు, మార్గదర్శకాల ప్రకారం అధికారులు పరిశీలించాలని సభ్యులు కోరారు.

**ఎన్నిక రద్దు చేసి మళ్లీ నిర్వహించాలి**
ఎన్నికల ప్రక్రియపై స్వతంత్ర, నిష్పక్షపాత విచారణ జరిపించాలని, అభ్యంతరాలు తెలిపిన సభ్యుల వాంగ్మూలాలను నమోదు చేయాలని సభ్యులు డిమాండ్ చేశారు. విచారణలో నిబంధనల ఉల్లంఘనలు నిర్ధారణ అయితే ప్రస్తుత ఎన్నికను రద్దు చేసి, జిల్లా స్థాయి సీనియర్ అధికారుల పర్యవేక్షణలో రహస్య బ్యాలెట్ విధానంలో తిరిగి ఎన్నిక నిర్వహించాలని కోరారు. ఎన్నికల ప్రక్రియను ప్రభావితం చేసిన అధికారులు లేదా వ్యక్తులపై నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. మహిళా సాధికారత, పారదర్శకత, ప్రజాస్వామ్య విలువలను కాపాడేందుకు అధికారులు తక్షణమే స్పందించాలని కోరారు. ఈ సందర్భంగా గ్రామ సంఘం అధ్యక్షులు సంగెం హారిక కొణతం సరస్వతి మద్యనపు రజిని రాగిరీ ఉమ వి ఓ సభ్యులు సీనియర్ వార్డు సభ్యులు నూతక్కి సాంబశివరావు, వార్డు సభ్యులు దైద భద్రయ్య, రాగం వీరభద్రం, ఆమెడ మల్లికార్జున్, మాజీ వార్డు సభ్యులు ఇరుగు వెంకన్న, మహిళా సభ్యులు తదితరులు ఉన్నారు.

# జనం వాయిస్ కథనానికి స్పందన

- సంతా సమస్యపై అధికారుల స్పందన.. డ్రైనేజీకి వర్షపు నీటి మళ్లింపు!
- తాత్కాలిక చర్యలు కాకుండా శాశ్వత పరిష్కారం చూపాలి : సీపీఐ కురవి టౌన్ కార్యదర్శి తురక రమేష్.




**కురవి, సెప్టెంబర్ 15 (జనం వాయిస్):**
మహబూబాబాద్ జిల్లా కురవి మేజర్ గ్రామ పంచాయతీ పరిధిలో నిర్వహిస్తున్న పశువుల సంత, తైబజార్‌లో కనీస సౌకర్యాల కొరతపై మంగళవారం జనం వాయిస్ దినపత్రికలో ప్రచురితమైన "సంతా.. మా ఊరి సంతా.. పశువుల సంత.. తైబజార్‌లో సౌకర్యాలు కరువు" అనే కథనానికి అధికారులు స్పందించారు. కథనంపై స్పందించిన గ్రామ పంచాయతీ అధికారులు సిబ్బందితో పశువుల సంత, తైబజార్ ప్రాంతాన్ని పరిశీలించి, అక్కడ నిలిచిన వర్షపు నీటిని సైడ్ డ్రైనేజీ వైపు మళ్లించే చర్యలు చేపట్టారు. దీంతో సంతకు వచ్చే రైతులు, వ్యాపారులకు కొంతమేర ఉపశమనం కలిగింది. అయితే, తాత్కాలిక ప్రత్యామ్నాయ చర్యలతో సమస్యకు పూర్తిస్థాయి పరిష్కారం లభించదని సీపీఐ కురవి టౌన్ కార్యదర్శి తురక రమేష్ అన్నారు. సంత, తైబజార్‌లో వర్షపు నీరు నిలవకుండా శాశ్వత డ్రైనేజీ వ్యవస్థ, తాగునీరు, పారిశుద్ధ్యం తదితర మౌలిక సదుపాయాలు కల్పించాలని డిమాండ్ చేశారు. పశువుల సంత ద్వారా గ్రామ పంచాయతీకి ఆదాయం వస్తున్నప్పటికీ, రైతులు, వ్యాపారులకు కనీస సౌకర్యాలు కల్పించకపోవడం సరైంది కాదన్నారు. అధికారులు, ప్రజాప్రతినిధులు ఇప్పటికైనా ప్రత్యేక దృష్టి సారించి శాశ్వత అభివృద్ధి పనులు చేపట్టాలని తురక రమేష్ కోరారు. ప్రజా సమస్యను వెలుగులోకి తీసుకువచ్చిన "జనం వాయిస్" కథనానికి అధికారులు స్పందించడం అభినందనీయమని, అయితే సమస్య పూర్తిగా పరిష్కరించే వరకు అధికారులు చర్యలు కొనసాగించాలని స్థానికులు కోరుతున్నారు.

# కమిషనర్ ఆదేశాలు బేఖాతరు.. చెత్త కుప్పలతో 1వ డివిజన్.

- ఆరు నెలలుగా చెత్త సేకరణ వాహనం జాడేది?.
- తీవ్ర ఆవేదన వ్యక్తం చేసిన కార్పొరేటర్ మడిపెల్లి విజయ మల్లేష్.








**జనం వాయిస్, గోదావరిఖని, సెప్టెంబర్ 15:**
రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 1వ డివిజన్‌లో పారిశుధ్య పరిస్థితులు అధ్వానంగా మారుతున్నాయని కార్పొరేటర్ మడిపెల్లి విజయ మల్లేష్ ఆవేదన వ్యక్తం చేశారు. గత ఆరు నెలలుగా చెత్త సేకరణ ఆటో ట్రాలీ డివిజన్‌లో సక్రమంగా తిరగకపోవడంతో పలు కాలనీల్లో చెత్త కుప్పలు పేరుకుపోయి ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. డివిజన్‌లోని పలు ప్రాంతాల్లో ఎక్కడపడితే అక్కడ చెత్త పేరుకుపోవడంతో దుర్వాసన వెదజల్లుతోందని, దీంతో ప్రజల ఆరోగ్యంపై ప్రభావం పడే ప్రమాదం ఉందని వారు పేర్కొన్నారు. నిరంతరం పారిశుధ్య పనులు చేపట్టి ప్రజలకు పరిశుభ్రమైన వాతావరణం కల్పించాల్సిన అధికారులు చెత్త సేకరణ విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు.

**ఆదేశాలున్నా అమలు ఎందుకు లేదు?**
1వ డివిజన్ అభివృద్ధి, పారిశుధ్య సమస్యలపై రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్, పెద్దపల్లి జిల్లా అదనపు కలెక్టర్, రామగుండం మున్సిపల్ కమిషనర్ స్థాయిలో పలుమార్లు ఆదేశాలు ఇచ్చినప్పటికీ క్షేత్రస్థాయిలో మాత్రం పరిస్థితుల్లో మార్పు కనిపించడం లేదని కార్పొరేటర్ విజయ మల్లేష్ అన్నారు. ఉన్నతాధికారుల ఆదేశాలను కింది స్థాయి సిబ్బంది పట్టించుకోకపోవడానికి కారణమేంటని ఆమె ప్రశ్నించారు. డివిజన్‌లో పారిశుధ్య పనులను ఎవరైనా అడ్డుకుంటున్నారా? లేక అధికారుల ఆదేశాలను అమలు చేయడంలో సిబ్బంది నిర్లక్ష్యం వహిస్తున్నారా? అనే అనుమానాలు ప్రజల్లో వ్యక్తమవుతున్నాయని తెలిపారు.

**వెంటనే చెత్త తొలగించాలి**
1వ డివిజన్‌లో నిలిచిపోయిన చెత్త సేకరణ వాహనాలను తక్షణమే పునరుద్ధరించాలని, ఇప్పటికే పేరుకుపోయిన చెత్తను పూర్తిస్థాయిలో తొలగించాలని కార్పొరేటర్ కోరారు. అవసరమైన ప్రాంతాల్లో బ్లీచింగ్ పౌడర్, ఫాగింగ్ తదితర పారిశుధ్య చర్యలు చేపట్టి డివిజన్‌ను పరిశుభ్రంగా ఉంచాలని అధికారులను డిమాండ్ చేశారు. అధికార పార్టీకి చెందిన కార్పొరేటర్ ప్రాతినిధ్యం వహిస్తున్న డివిజన్‌లోనే పారిశుధ్య పరిస్థితులు ఇలా ఉంటే, మిగతా డివిజన్లలో పరిస్థితి ఎలా ఉంటుందో అర్థం చేసుకోవచ్చని స్థానికులు చర్చించుకుంటున్నారు. ప్రజల ఆరోగ్యానికి సంబంధించిన పారిశుధ్య సమస్యలపై అధికారులు ఇకనైనా ప్రత్యేక దృష్టి సారించి తక్షణ చర్యలు చేపట్టాలని వారు కోరుతున్నారు.

# మందమర్రి ఏరియాలో ఘనంగా ఇంజనీర్స్ డే వేడుకలు

**జనం వాయిస్, మందమర్రి, సెప్టెంబర్ 15:**
మందమర్రి ఏరియాలోని ఎల్లందు క్లబ్‌లో భారతరత్న సర్ మోక్షగుండం విశ్వేశ్వరయ్య జయంతిని పురస్కరించుకుని ఇంజనీర్స్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఏరియా జనరల్ మేనేజర్ ముఖ్య అతిథిగా హాజరై విశ్వేశ్వరయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఇంజనీరింగ్, నీటిపారుదల రంగాలకు ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమన్నారు. సింగరేణి అభివృద్ధిలో ఇంజనీర్ల పాత్ర కీలకమని, ఆధునిక సాంకేతికతతో భద్రతకు ప్రాధాన్యమిస్తూ ఉత్పత్తి లక్ష్యాలను సాధించాలని సూచించారు. ప్రతిభ కనబరిచిన ఇంజనీర్లు, అధికారులను జీఎం అభినందించారు. కార్యక్రమంలో ఏరియా అధికారులు, ప్రాజెక్టు అధికారులు, ఇంజనీర్లు, మేనేజర్లు, సీనియర్ పీఓలు పాల్గొన్నారు.



డైనమిక్ జనం వాయిస్ తెలుగు దినపత్రిక
PRGI NO: TGTEL/26/A0383
నిజం మా మాట | న్యాయం మా ధ్యేయం | ప్రజల కోసం మా ప్రయాణం

# రెక్కాడితే గానీ డొక్కాడని కుటుంబానికి కష్టకాలం..!

- ప్రమాదంలో రెండు చేతులు కోల్పోయిన పంచాయతీ కార్మికుడు.
- కుటుంబ పోషణ భారంగా మారిన వైనం.
- వీధిలైట్ అమర్చుతుండగా కూలిన విద్యుత్ స్తంభం.
- రెండు చేతులు విరిగి మంచానికే పరిమితమైన పాక కృష్ణ.



కురవి, సెప్టెంబర్ 15 (జనం వాయిస్):
మహబూబాబాద్ జిల్లా కురవి మేజర్ గ్రామ పంచాయతీలో కొన్నేళ్లుగా ఎలక్ట్రిషియన్ సిబ్బందిగా విధులు నిర్వహిస్తున్న పాక కృష్ణకు విధి నిర్వహణలో తీవ్ర ప్రమాదం జరిగింది. ఇటీవల కురవి 1వ వార్డులో వీధిలైట్ అమర్చేందుకు వెళ్లిన సమయంలో విద్యుత్ స్తంభం కూలిపోవడంతో కృష్ణ కిందపడిపోయాడు. ఈ ఘటనలో ఆయన రెండు చేతులకు తీవ్ర గాయాలై, ఎముకలు విరిగాయి.

**రెక్కాడితే గానీ డొక్కాడని కుటుంబం..,**
కృష్ణ కుటుంబానికి ఆయనే ప్రధాన ఆధారం. చాలీచాలని వేతనంపై ఆధారపడి జీవించే కృష్ణ ప్రస్తుతం రెండు చేతులు పనిచేయని పరిస్థితిలో ఉండటంతో కుటుంబ పోషణ భారంగా మారింది. ఆయనకు ఇద్దరు కూతుళ్లు ఉండటంతో కుటుంబ సభ్యులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

**ప్రమాదం జరిగితే పట్టించుకునే వారెవరు?**
పంచాయతీ పనుల్లో భాగంగా విధులు నిర్వహిస్తున్న సిబ్బందికి ప్రమాదం జరిగినప్పుడు వారి కుటుంబాలను ఆదుకోవాల్సిన బాధ్యతపై అధికారులు, ప్రజాప్రతినిధులు దృష్టి సారించాలని గ్రామస్తులు కోరుతున్నారు. ఎన్నో ఏళ్లుగా పంచాయతీ సేవల్లో పనిచేస్తున్న కృష్ణకు ప్రమాదం జరిగినా తగిన స్థాయిలో స్పందన లేకపోవడం పట్ల వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**ఆర్థిక సాయం అందించాలి :**
కృష్ణ పూర్తిగా కోలుకునే వరకు కుటుంబానికి గ్రామ పంచాయతీ, సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు తక్షణ ఆర్థిక సహాయం అందించాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు. విధి నిర్వహణలో గాయపడిన పంచాయతీ కార్మికుడికి వైద్య ఖర్చులు, అవసరమైన సహాయం అందించి, కుటుంబానికి అండగా నిలవాలని కోరుతున్నారు. "కార్మికుడి కష్టం అవసరమైనప్పుడు మాత్రమే గుర్తు చేసుకోకుండా.. ప్రమాదంలో ఉన్నప్పుడు కూడా పంచాయతీ యంత్రాంగం అండగా నిలవాలి" అని గ్రామస్తులు పేర్కొన్నారు.

# గిరిజనులకు స్వర్ణయుగం కేసీఆర్ పాలనే

- తండాలకు స్వయంపాలన.. గిరిజనుల ఆత్మగౌరవానికి పెద్దపీట.
- మాజీ ఎమ్మెల్యే శంకర్ నాయక్.



మహబూబాబాద్, సెప్టెంబర్ 15 (జనం వాయిస్) :
గిరిజనులకు స్వర్ణయుగం అంటే అది మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ పాలనేనని మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ మహబూబాబాద్ నియోజకవర్గ ఇన్‌చార్జి బానోత్ శంకర్ నాయక్ అన్నారు. మంగళవారం మహబూబాబాద్‌లోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన నియోజకవర్గ గిరిజన నాయకుల సమావేశానికి ఆయన అధ్యక్షత వహించారు. సమావేశానికి మాజీ మంత్రి సత్యవతి రాథోడ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా శంకర్ నాయక్ మాట్లాడుతూ.. "అపన్ తాండేమా.. అపన్ రాజ్" అనే నినాదంతో తండాల ఆత్మగౌరవానికి కేసీఆర్ ప్రభుత్వం అంకురార్పణ చేసిందన్నారు. గిరిజనుల అభివృద్ధి అంటే కేవలం ఆర్థిక ప్రగతి మాత్రమే కాదని, వారి చరిత్ర, సంస్కృతి, సంప్రదాయాలకు గౌరవం కల్పించడం కూడా అంతే ముఖ్యమని కేసీఆర్ ప్రభుత్వం చాటి చెప్పిందన్నారు. తండాలో పుట్టిన బిడ్డ చేతిలో పుస్తకం, రైతు చేతిలో పట్టా, సాగుకు పెట్టుబడి, యువతకు నైపుణ్యం, కుటుంబానికి సంక్షేమ భరోసా, తండాలకు స్వయంపాలన వంటి మార్పులకు కేసీఆర్ నాయకత్వమే కారణమని పేర్కొన్నారు. గిరిజనుల రిజర్వేషన్లను 6 శాతం నుంచి 10 శాతానికి పెంచిన కేసీఆర్‌కు కృతజ్ఞతగా ఈ నెల 17న రాష్ట్రంలోని ప్రతి తండాలో ఆయన చిత్రపటానికి పాలాభిషేకాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. అలాగే తండాలను ప్రత్యేక గిరిజన గ్రామపంచాయతీలుగా ఏర్పాటు చేయడం ద్వారా గిరిజనులకు రాజకీయ ప్రాతినిధ్యం కల్పించారని తెలిపారు. 3,146 ప్రత్యేక గిరిజన గ్రామపంచాయతీల ఏర్పాటు వల్ల వేలాది మంది గిరిజనులు సర్పంచులు, వార్డు సభ్యులుగా రాజకీయ రంగంలోకి వచ్చారని శంకర్ నాయక్ అన్నారు. తండాలకు నేరుగా ప్రభుత్వ నిధులు రావడంతో అభివృద్ధి సాధ్యమైందని పేర్కొన్నారు. గిరిజనుల అభివృద్ధికి కృషి చేసిన కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావు, మాజీ మంత్రి సత్యవతి రాథోడ్‌లకు గిరిజన సమాజం రుణపడి ఉంటుందని అన్నారు. కేసీఆర్ పాలనలో తమకు జరిగిన అభివృద్ధిని గిరిజనులు గుర్తు చేసుకుంటున్నారని, మళ్లీ కేసీఆర్ నాయకత్వం రావాలని కోరుకుంటున్నారని శంకర్ నాయక్ పేర్కొన్నారు. "మళ్లీ కేసీఆర్.. మళ్లీ గిరిజన సంక్షేమం.. మళ్లీ స్వర్ణయుగం" అనే ఆకాంక్ష గిరిజన తండాల్లో బలంగా వినిపిస్తోందన్నారు. ఈ సమావేశంలో నియోజకవర్గానికి చెందిన బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, మాజీ అధ్యక్షులు, కౌన్సిలర్లు, గిరిజన సర్పంచులు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, మాజీ కౌన్సిలర్లు, మాజీ ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ గిరిజన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ హామీలకు యువత గుడ్‌బై

- బీఆర్ఎస్ బాటలో మహబూబాబాద్ యువత.
- కాంగ్రెస్ వైఫల్యాలను ప్రజల్లో ఎండగడతాం : వరిపల్లి అనిల్‌కుమార్.



మహబూబాబాద్, సెప్టెంబర్ 15 (జనం వాయిస్):
ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను అమలు చేయడంలో ప్రభుత్వం విఫలమైందని ఆరోపిస్తూ మహబూబాబాద్ నియోజకవర్గానికి చెందిన పలువురు యువకులు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. రాష్ట్ర యువ నాయకుడు వరిపల్లి అనిల్‌కుమార్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్ సమక్షంలో యువ నాయకులు గులాబీ కండువాలు కప్పుకున్నారు. ఈ సందర్భంగా వరిపల్లి అనిల్‌కుమార్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం యువత, రైతులకు ఇచ్చిన హామీల అమలులో నిర్లక్ష్యం చేస్తోందని విమర్శించారు. ఎన్నికల సమయంలో హామీ ఇచ్చిన రూ.5 లక్షల జాబ్ కార్డు, రాజీవ్ యువ వికాసం వంటి అంశాలపై ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో నిలిచిపోయిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు ఊపిరి పోయాలంటే కేసీఆర్ నాయకత్వం అవసరమని అన్నారు. మహబూబాబాద్ నియోజకవర్గ సమగ్ర అభివృద్ధికి మాజీ ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్ నాయకత్వమే బలమని పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో యువతను ఏకం చేసి శంకర్ నాయక్ గెలుపు కోసం క్షేత్రస్థాయిలో విస్తృతంగా పనిచేస్తామని తెలిపారు. రైతులు ఎదుర్కొంటున్న సాగునీరు, వ్యవసాయ సమస్యలు సహా ప్రజా సమస్యలపై రాజీలేని పోరాటం చేస్తామని యువ నాయకులు స్పష్టం చేశారు. ప్రజల తరఫున నిరంతరం ప్రశ్నించే గొంతుకగా నిలుస్తామని పేర్కొన్నారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్ బీఆర్ఎస్‌లో చేరిన యువ నాయకులకు గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో నెల్లుట్ల అజయ్, రవితేజ, బానోత్ జైత్ రామ్, ఆదిత్య, నందు తదితర యువ నాయకులు బీఆర్ఎస్ సభ్యత్వం స్వీకరించారు.

# తిరుగుబాటు నేర్పింది కమ్యూనిస్టుల సాయుధ పోరాటమే

**నల్లు సుధాకర్ రెడ్డి సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు.**

కురవి, సెప్టెంబర్ 15 (జనం వాయిస్) :
తెలంగాణ గడ్డపై ప్రజలకు తిరగబడే ధైర్యాన్ని, ప్రశ్నించే తత్వాన్ని నేర్పింది కమ్యూనిస్టుల రైతాంగ సాయుధ పోరాటమేనని సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు నల్లు సుధాకర్ రెడ్డి అన్నారు. మంగళవారం కొరవి మండల కేంద్రంలో సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట 78వ వార్షికోత్సవాలను ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా అమరవీరుల స్తూపానికి పూలమాలవేసి, అరుణ పతాకాన్ని ఎగురవేసిన సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ గడ్డపై దొరల, దేశముకుల, జాగిర్దారుల ధమనకాండపై, రజాకార్ల రాక్షసత్వానికి వ్యతిరేకంగా మట్టి మనుషులకు తిరుగుబాటు తత్వాన్ని నేర్పి ఎర్రజెండా నాయకత్వంలో భూమి, భుక్తి, వెట్టి చాకిరి విముక్తి కోసం వీరోచిత పోరాటం చేసి నాలుగువేల మంది ప్రాణాల బలిదానాలతో, 3000 గ్రామాలను విముక్తి చేసి,పది లక్షల ఎకరాల భూమిని పేదలకు పంచి,దొరలను నగరాల వైపు పారదోలి, రజాకార్ల దాష్టికాలను ఎదుర్కొని నిజాం తోకముడిచే విధంగా అజరామర పోరాటాన్ని నిర్వహించిన ఫలితంగానే నాటి హైదరాబాదు భారత్ యూనియన్ లో కలిసిందనేది చారిత్రక సత్యమని, అలాంటి చరిత్రను మసిపూసి మారేడు కాయలు చేసే విధంగా బిజెపి లాంటి మతతత్వ పార్టీలు చేసే ప్రయత్నాలను ప్రగతిశీల శక్తులు తిప్పి కొట్టాలని కోరారు. సాయిధ పోరాట చరిత్రను పాఠ్యాంశాలలో చేర్చి, సెప్టెంబర్ 17 విలీన దినాన్ని ప్రభుత్వమే అధికారికంగా నిర్వహించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు నెల్లూరు నాగేశ్వరరావు, కురవి పట్టణ కార్యదర్శి తురక రమేష్,బుడమ వెంకన్న,దూది కట్ల సారయ్య, కన్నె వెంకన్న,కలగూర నాగరాజు, రామగోని రవి, బొల్లం అనిల్, బొడ్డు ఉదయ్, కాట్యాల వీరన్న, పాపయ్య, సూరి, దుశీద్ర వేణు, సంజయ్ తదితరులు పాల్గొన్నారు.




# గోదావరిఖని లో గంజాయి పట్టివేత.. ఇద్దరు అరెస్ట్

- చంద్రపూర్ నుంచి రైలు మార్గంలో తరలింపు.
- 1.50 కిలోల గంజాయి స్వాధీనం.




జనం వాయిస్, గోదావరిఖని, సెప్టెంబర్ 15:
గంజాయి అక్రమ రవాణాకు పాల్పడుతున్న ఇద్దరు యువకులను గోదావరిఖని వన్‌టౌన్ పోలీసులు అరెస్ట్ చేశారు. వారి వద్ద నుంచి సుమారు 1.50 కిలోల ఎండిన గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. పట్టుబడిన గంజాయి విలువ సుమారు రూ.52,500 ఉంటుందని పోలీసులు తెలిపారు. పోలీసుల వివరాల ప్రకారం.. గోదావరిఖని బస్టాండ్ ఔట్‌గేట్ వద్ద మంగళవారం మధ్యాహ్నం 12.30 గంటల సమయంలో పోలీసులు వాహన తనిఖీలు నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో పోలీసులను గమనించిన ఇద్దరు వ్యక్తులు అక్కడి నుంచి తప్పించుకునేందుకు ప్రయత్నించగా పోలీసులు వారిని అదుపులోకి తీసుకున్నారు. అనంతరం వారి వద్ద ఉన్న బ్యాగులను తనిఖీ చేయగా ఎండిన గంజాయి ఆకులు, పుష్పాలు ఉన్న ప్యాకెట్లు గుర్తించినట్లు పోలీసులు తెలిపారు. నిందితులను పంచుల సమక్షంలో విచారించగా, వారు మహారాష్ట్రలోని చంద్రపూర్ రైల్వే స్టేషన్ పరిసర ప్రాంతంలో గుర్తుతెలియని వ్యక్తి వద్ద గంజాయిని కొనుగోలు చేసినట్లు వెల్లడించినట్లు పోలీసులు తెలిపారు. చంద్రపూర్ నుంచి రైలు మార్గంలో మంచిర్యాలకు చేరుకుని, అక్కడి నుంచి ఆటోలో గోదావరిఖనికి వచ్చినట్లు విచారణలో వెల్లడైనట్లు పోలీసులు తెలిపారు. హైదరాబాద్‌లో గంజాయిని విక్రయించి డబ్బులు సంపాదించేందుకు తరలిస్తున్నట్లు నిందితులు వెల్లడించినట్లు పేర్కొన్నారు. అరెస్టయిన వారిని సికింద్రాబాద్‌కు చెందిన పిన్నోజి గోపి (24), మాచర్ల పవన్ కుమార్ (19) గా పోలీసులు గుర్తించారు. వారి వద్ద నుంచి 1.50 కిలోల గంజాయితో పాటు గంజాయి తరలించేందుకు ఉపయోగించిన బ్యాగ్‌లు, రెండు మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. స్వాధీనం చేసుకున్న గంజాయిని పంచుల సమక్షంలో సీజ్ చేసి, పంచనామా ప్రకారం భద్రపరిచినట్లు పోలీసులు తెలిపారు. ఈ ఘటనపై గోదావరిఖని వన్‌టౌన్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి, ఇద్దరు నిందితులను అరెస్ట్ చేసినట్లు వెల్లడించారు.

**కఠిన చర్యలు తప్పవు**
గంజాయి సహా ఇతర మాదకద్రవ్యాల అక్రమ రవాణా, విక్రయాలకు పాల్పడితే కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరించారు. మాదకద్రవ్యాల అక్రమ రవాణా, విక్రయాలపై సమాచారం తెలిసిన వెంటనే పోలీసులకు తెలియజేయాలని గోదావరిఖని వన్ టౌన్ సిఐ ఇంద్రసేన రెడ్డి ప్రజలను కోరారు.

# సాంకేతిక లోపంతో ధ్రువీకరణ పత్రాల జారీలో జాప్యం..

- నిర్దిష్ట గడువులోగా దరఖాస్తుల పరిష్కారం.
- తహసీల్దార్ ఆర్.ప్రవీణ్ కుమార్.




జనం వాయిస్,శాయంపేట, సెప్టెంబరు 15:
ఆన్‌లైన్ పోర్టల్‌లో సాంకేతిక పరిజ్ఞాన లోపం కారణంగా కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రాల జారీలో స్వల్ప జాప్యం జరుగుతోందని తహసీల్దార్ ఆర్. ప్రవీణ్‌కుమార్ మంగళవారం ప్రకటనలో తెలిపారు. ప్రస్తుతం పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను నిర్దిష్ట గడువులోగా పరిష్కరిస్తామని పేర్కొన్నారు. గతంలో జారీ చేసిన చెల్లుబాటు అయ్యే కుల ధ్రువీకరణ పత్రాలను ప్రభుత్వ సంక్షేమ పథకాలకు నిబంధనల మేరకు వినియోగించుకోవచ్చన్నారు. దరఖాస్తుదారులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, సాంకేతిక సమస్యను దృష్టిలో ఉంచుకుని సహకరించాలని కోరారు.

# యువతకు ఉద్యోగావకాశాలు..!

- 17న జిల్లా ఎంప్లాయ్‌మెంట్ కార్యాలయంలో మెగా నియామకాలు.
- ఎస్ఎస్‌సీ నుంచి డిగ్రీ వరకు అర్హత.
- జిల్లా ఉపాధి అధికారి టి. రజిత.



మహబూబాబాద్, సెప్టెంబర్ 15 (జనం వాయిస్):
నిరుద్యోగ యువతకు ఉద్యోగావకాశాలు కల్పించేందుకు మహబూబాబాద్ జిల్లా ఉపాధి కార్యాలయం ఆధ్వర్యంలో ఈ నెల 17న జాబ్ మేళా నిర్వహించనున్నట్లు జిల్లా ఉపాధి అధికారి టి. రజిత తెలిపారు. హైదరాబాద్‌కు చెందిన వివిసి గ్రూప్, మహబూబాబాద్‌లోని ఫ్లిప్‌కార్ట్ సంస్థల్లో వివిధ ఉద్యోగాలకు అభ్యర్థులను ఎంపిక చేయనున్నట్లు పేర్కొన్నారు. వివిసి గ్రూప్‌లో ఫోర్ వీలర్ సర్వీస్ టెక్నీషియన్, ఆటోమోటివ్ సేల్స్ ఎగ్జిక్యూటివ్, ఆటోమోటివ్ షోరూమ్ హోస్ట్ పోస్టులకు, ఫ్లిప్‌కార్ట్‌లో డెలివరీ బాయ్స్ పోస్టులకు నియామకాలు చేపట్టనున్నట్లు తెలిపారు. ఎస్ఎస్‌సీ, ఐటీఐ, డిప్లొమా, డిగ్రీ విద్యార్హతలు కలిగిన అర్హత, ఆసక్తి ఉన్న పురుష అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అధికారులు సూచించారు. అభ్యర్థులు తమ విద్యార్హతల సర్టిఫికెట్లు, రెజ్యూమ్‌తో ఈ నెల 17న ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు జిల్లా ఎంప్లాయ్‌మెంట్ కార్యాలయానికి హాజరుకావాలి. రూమ్ నంబర్ 25, రెండో అంతస్తు, సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం (నూతన కలెక్టరేట్), కురవి రోడ్, మహబూబాబాద్. యువత ఈ ఉద్యోగ మేళాను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# ప్రైవేటు ఆసుపత్రుల స్కానింగ్ సెంటర్ల తనిఖీ

మహబూబాబాద్, సెప్టెంబర్ 15 (జనం వాయిస్):
మహబూబాబాద్ పట్టణంలోని ప్రైవేటు ఆసుపత్రులు మరియు స్కానింగ్ సెంటర్లలో జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ బి. రవి రాథోడ్ ఆధ్వర్యంలో వైద్య బృందంతో కలిసి మంగళవారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీలలో స్కానింగ్ యంత్రాలకు సంబంధించిన ఇన్వాయిస్ నంబర్లు, ఫారం- ఎఫ్ రికార్డులు, ఇతర సంబంధిత రికార్డులను అధికారులు పరిశీలించారు. స్కానింగ్ సెంటర్లలో పీసీపీండిట్చట్టం నిబంధనలు పాటిస్తున్నారా లేదా అనే అంశాలను కూడా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి మాట్లాడుతూ, లింగ నిర్ధారణ చేయడం, చేయించడం లేదా లింగ నిర్ధారణకు ప్రోత్సహించడం చట్టరీత్యా నేరమని తెలిపారు. పీసీపీండిట్ చట్టం ప్రకారం నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడంతో పాటు, అవసరమైన సందర్భాల్లో సంబంధిత స్కానింగ్ సెంటర్ ,ఆసుపత్రిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రైవేటు ఆసుపత్రులు మరియు స్కానింగ్ సెంటర్ల నిర్వాహకులు చట్టంలోని అన్ని నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని, రికార్డులను సక్రమంగా నిర్వహించాలని, లింగ నిర్ధారణకు సంబంధించిన ఎలాంటి కార్యకలాపాలకు పాల్పడరాదని డాక్టర్ బి. రవి రాథోడ్ సూచించారు. ఈ కార్యక్రమంలో పిఓఎంహెచ్ఎన్ డాక్టర్ విరాజిత, డాక్టర్ శివకుమార్, డిప్యూటీ డెమో రాజకుమార్, మనోహర్, ప్రశాంత్ గారు పాల్గొన్నారు.



# ఓటరు జాబితా సవరణపై తనిఖీ

**నోటీసులు అందుకున్న ఓటర్లు తప్పనిసరిగా హియరింగ్‌కు హాజరుకావాలి : కలెక్టర్ స్నేహ శబరిష్.**

మహబూబాబాద్, సెప్టెంబర్ 15 (జనం వాయిస్) :
మహబూబాబాద్ జిల్లాలో కొనసాగుతున్న స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (సర్) ఓటరు జాబితా సవరణ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్ మంగళవారం స్వయంగా తనిఖీ చేశారు. మహబూబాబాద్ మండలం, పట్టణ పరిధిలోని అమనగల్, బలరాం తండా, 16వ వార్డు, గుమ్మడూరు ప్రాంతాల్లో నోటీసులు అందుకున్న ఓటర్లకు నిర్వహిస్తున్న హియరింగ్ ప్రక్రియను పరిశీలించి, బూత్ లెవల్ అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల సంఘం సూచించిన నిబంధనలు, షెడ్యూల్ ప్రకారం జిల్లాలోని గ్రామపంచాయతీలు, వార్డులు, మున్సిపల్ పరిధిలోని అన్ని పోలింగ్ కేంద్రాల్లో ఓటరు జాబితా సవరణ ప్రక్రియను పకడ్బందీగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఓటరు మ్యాపింగ్‌లో సమస్యలు ఉన్న వారికి నోటీసులు అందించామని, నోటీసులు పొందిన వారు అందులో పేర్కొన్న తేదీల్లో సంబంధిత పోలింగ్ కేంద్రానికి 11 రకాల గుర్తింపు పత్రాలతో హాజరై తమ ఓటు వివరాలను నిర్ధారించుకోవడం బాధ్యత అని సూచించారు. ప్రభుత్వ సెలవు దినాల్లో సైతం హియరింగ్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. ఇప్పటికీ మ్యాపింగ్ చేసుకోని ఓటర్లు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి వెంటనే మ్యాపింగ్ ప్రక్రియను పూర్తి చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. డబుల్ ఓటర్లు, మరణించిన వారి పేర్లు, వేరే ప్రాంతాలకు మారిన ఓటర్లు, మార్పులు--చేర్పులు, కొత్త ఓటర్ల నమోదు తదితర అంశాలను పరిశీలించి పారదర్శకమైన ఓటరు జాబితా రూపొందించడమే లక్ష్యంగా ఈ కార్యక్రమం చేపట్టినట్లు వెల్లడించారు. ఇంకా సమయం ఉన్నందున నోటీసులు అందుకున్న ప్రతి ఒక్కరూ సంబంధిత సమాచారంతో పోలింగ్ కేంద్రాలకు వెళ్లి హియరింగ్‌కు హాజరై తమ ఓటు హక్కును భద్రపరచుకోవాలని కలెక్టర్ కోరారు. ఈ పర్యటనలో తహసీల్దార్ రాజేశ్వర్‌తో పాటు సంబంధిత అధికారులు, ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు.



# బౌలింగ్‌లో నితీశ్, బ్యాటింగ్‌లో సంజూ..

రెండో టీ20లోనూ ఆఫ్ఘన్ ఓటమి... భారత్‌కు మరో సిరీస్!.

ఆఫ్ఘనిస్థాన్‌తో రెండో టీ20లో భారత్ ఘన విజయం.

మరో మ్యాచ్ మిగిలుండగానే 2-0 తేడాతో సిరీస్ కైవసం.

విధ్వంసక బ్యాటింగ్‌తో చెలరేగిన సంజూ శాంసన్, అభిషేక్ శర్మ.

బంతితో ఆకట్టుకున్న తెలుగు తేజం నితీశ్ కుమార్ రెడ్డి.

15 ఓవర్లలోపే లక్ష్యాన్ని ఛేదించిన టీమిండియా.



ఆఫ్ఘనిస్థాన్‌తో జరుగుతున్న టీ20 సిరీస్‌ను భారత జట్టు మరో మ్యాచ్ మిగిలుండగానే కైవసం చేసుకుంది. ఢిల్లీలోని అరుణ్ జైట్లీ స్టేడియంలో మంగళవారం జరిగిన రెండో టీ20లో సమష్టి ప్రదర్శనతో అదరగొట్టిన టీమిండియా, 7 వికెట్ల తేడాతో ఆఫ్ఘన్‌పై ఘన విజయం సాధించింది. ఈ విజయంతో మూడు మ్యాచ్‌ల సిరీస్‌ను 2-0తో సొంతం చేసుకుంది. తొలుత బౌలింగ్‌లో యువ ఆల్‌రౌండర్ నితీశ్ కుమార్ రెడ్డి, ఆపై బ్యాటింగ్‌లో ఓపెనర్లు సంజూ శాంసన్, అభిషేక్ శర్మ విధ్వంసంతో భారత్ విజయాన్ని సునాయాసం చేశారు. 160 పరుగుల లక్ష్య ఛేదనలో బరిలోకి దిగిన భారత్‌కు ఓపెనర్లు అదిరిపోయే ఆరంభాన్నిచ్చారు. ముఖ్యంగా సంజూ శాంసన్ ఆకాశమే హద్దుగా చెలరేగాడు. కేవలం 22 బంతుల్లో 7 ఫోర్లు, 4 సిక్సర్లతో 57 పరుగులు చేసి అఫ్గాన్ బౌలర్లకు చుక్కలు చూపించాడు. అతనికి అభిషేక్ శర్మ (19 బంతుల్లో 39) తోడవడంతో పవర్‌ప్లేలోనే మ్యాచ్‌పై భారత్ పట్టు సాధించింది. వీరిద్దరూ తొలి వికెట్‌కు కేవలం 6.2 ఓవర్లలోనే 88 పరుగులు జోడించి విజయాన్ని ఖాయం చేశారు. ఆ తర్వాత ఇషాన్ కిషన్ (38 నాటౌట్) నిలకడగా ఆడి లాంఛనాన్ని పూర్తి చేయడంతో, భారత్ 14.5 ఓవర్లలోనే లక్ష్యాన్ని ఛేదించింది. ఆఫ్ఘన్ బౌలర్లలో స్టార్ స్పిన్నర్ రషీద్ ఖాన్ ఒక్కడే 3 వికెట్లు పడగొట్టి కాస్త ఫర్వాలేదనిపించాడు. అంతకుముందు, టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన ఆఫ్ఘనిస్థాన్ నిర్ణీత 20 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 159 పరుగులు చేసింది. కెప్టెన్ ఇబ్రహీం జద్రాన్ (37), చివర్లో రషీద్ ఖాన్ (28) రాణించడంతో ఆఫ్ఘన్ ఆ మాత్రం స్కోరైనా చేయగలిగింది. భారత బౌలర్లలో తెలుగు తేజం నితీశ్ కుమార్ రెడ్డి 3 వికెట్లతో అద్భుతంగా రాణించాడు. అర్ష్‌దీప్ సింగ్ రెండు వికెట్లు తీయగా, బుమ్రా, అక్షర్ పటేల్, రవి బిష్ణోయ్ తలో వికెట్ దక్కించుకున్నారు. సిరీస్ ఇప్పటికే కైవసం కావడంతో నామమాత్రమైన చివరి మ్యాచ్‌లోనూ గెలిచి క్లీన్‌స్వీప్‌పై టీమిండియా కన్నేసింది. ఈ సిరీస్ లో మూడో టీ20 ఎల్లుండి (సెప్టెంబరు 17) ఇదే మైదానంలో జరగనుంది.

# సచిన్ టెండూల్కర్ ప్రపంచ రికార్డును బ్రేక్ చేసిన జింబాబ్వే ఆటగాడు

సచిన్ సుదీర్ఘ వన్డే కెరీర్ రికార్డును బద్దలు కొట్టిన బ్రెండన్ టేలర్.

ఆస్ట్రేలియాతో మ్యాచ్‌లో బరిలోకి దిగి ఈ ఘనత.

22 ఏళ్ల 146 రోజుల కెరీర్‌తో ప్రపంచంలోనే తొలి ఆటగాడిగా గుర్తింపు.

2027 ప్రపంచకప్ లక్ష్యంగా మళ్లీ జాతీయ జట్టుకు ఆడుతున్న టేలర్.

జింబాబ్వే వెటరన్ వికెట్ కీపర్ బ్యాటర్ బ్రెండన్ టేలర్ అంతర్జాతీయ క్రికెట్‌లో అరుదైన ప్రపంచ రికార్డును నెలకొల్పాడు. క్రికెట్ దిగ్గజం సచిన్ టెండూల్కర్ పేరిట ఉన్న సుదీర్ఘ వన్డే కెరీర్ రికార్డును టేలర్ బద్దలు కొట్టాడు. నేడు హరారే స్పోర్ట్స్ క్లబ్‌లో ఆస్ట్రేలియాతో జరిగిన తొలి వన్డేలో బరిలోకి దిగడం ద్వారా ఈ ఘనత సాధించాడు. తద్వారా అంతర్జాతీయ క్రికెట్‌లో తన పునరాగమనాన్ని చిరస్మరణీయం చేసుకున్నాడు. 2004లో వన్డే అరంగేట్రం చేసిన బ్రెండన్ టేలర్, తన కెరీర్‌ను 22 ఏళ్ల 146 రోజులకు విస్తరించాడు. దీంతో ప్రపంచంలోనే అత్యంత సుదీర్ఘకాలం వన్డేలు ఆడిన ఆటగాడిగా కొత్త చరిత్ర సృష్టించాడు. ఇప్పటివరకు ఈ రికార్డు సచిన్ టెండూల్కర్ (22 ఏళ్ల 91 రోజులు) పేరిట ఉండేది. టేలర్ కెరీర్ ఎన్నో ఎత్తుపల్లాలతో నిండి ఉంది. జింబాబ్వే తరఫున అత్యధిక పరుగులు చేసిన రెండో ఆటగాడిగా (6,704) కొనసాగుతున్న టేలర్, 2015 ప్రపంచకప్ తర్వాత అంతర్జాతీయ క్రికెట్‌కు వీడ్కోలు పలికి ఇంగ్లండ్‌లో కోల్‌పాక్ ఒప్పందంపై ఆడాడు. రెండేళ్ల తర్వాత మళ్లీ జాతీయ జట్టులోకి తిరిగి వచ్చినా, 2021లో మరోసారి రిటైర్మెంట్ ప్రకటించాడు. ఆ తర్వాత 2019లో కొందరు బుకీలు తనకు కొకైన్ ఇచ్చి బ్లాక్‌మెయిల్ చేయడానికి ప్రయత్నించారని, ఆ విషయాన్ని ఐసీసీకి చెప్పడంలో ఆలస్యం చేసినందుకు మూడున్నరేళ్ల నిషేధానికి గురయ్యానని వెల్లడించి సంచలనం సృష్టించాడు. ఈ నిషేధం తర్వాత కోచింగ్‌పై దృష్టి పెట్టాలనుకున్న టేలర్‌ను జింబాబ్వే క్రికెట్ ఎండీ గివ్‌మోర్ మకోనీ ఒప్పించాడు. 2027 ప్రపంచకప్‌ను లక్ష్యంగా చేసుకుని తిరిగి జట్టులోకి రావాలని ప్రోత్సహించాడు. అతని మాటలతో స్ఫూర్తి పొందిన టేలర్, గతేడాది తిరిగి జాతీయ జట్టులోకి వచ్చి ఇప్పుడు సచిన్ రికార్డును బద్దలు కొట్టి తన పేరును క్రికెట్ చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించుకున్నాడు.



# దుమారం రేపుతున్న సిడ్నీ స్వీనీ యాడ్.. క్రీడల్లో మహిళలు ఇలా ఉండరంటూ క్రీడాకారిణుల ఫైర్



ప్రముఖ అమెరికన్ నటి సిడ్నీ స్వీనీ నటించిన ఒక వాణిజ్య ప్రకటన ఇప్పుడు తీవ్ర వివాదాన్ని రాజేసింది. స్పోర్ట్స్ ప్రెడిక్షన్ ప్లాట్‌ఫామ్ అయిన 'నోవిగ్' కోసం రూపొందించిన ఈ యాడ్‌లో క్రీడల్లో మహిళలను లైంగిక వస్తువుగా, కించపరిచేలా చూపించారంటూ ప్రపంచవ్యాప్తంగా మహిళా అథ్లెట్లు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ యాడ్‌పై సోషల్ మీడియా వేదికగా విమర్శల వర్షం కురుస్తోంది. ఈ వివాదాస్పద యాడ్‌లో సిడ్నీ స్వీనీ దాదాపు దుస్తులు లేకుండా, ఫుట్‌బాల్స్, ఇతర క్రీడా పరికరాలతో శరీరాన్ని కప్పుకున్నట్లుగా కనిపించారు. దీనిపై నాలుగుసార్లు ఒలింపిక్ స్విమ్మింగ్ స్వర్ణ పతక విజేత, ఆస్ట్రేలియాకు చెందిన అరియార్నే టిట్మస్ తీవ్రంగా స్పందించింది. "ఇది చూసి ఆగ్రహం కట్టలు తెంచుకుంది. మన సమాజం ఇప్పటికీ మహిళల శరీరాలను అడ్డుపెట్టుకుని డబ్బు సంపాదించడం, మహిళల క్రీడలను లైంగిక వస్తువులుగా చూపించడం ఆపలేదా?" అని ఆమె ఇన్‌స్టాగ్రామ్‌లో ప్రశ్నించింది. బ్రిటిష్ స్ప్రింటర్ అమీ హంట్ మరో అడుగు ముందుకేసి, బుడాపెస్ట్‌లో జరిగిన అల్టిమేట్ ఛాంపియన్‌షిప్‌లో 200 మీటర్ల రేసులో నాలుగో స్థానంలో నిలిచిన తర్వాత బీబీసీకి ఇచ్చిన ఇంటర్వ్యూలో నేరుగా స్పందించింది. ఆమె కెమెరా వైపు చూస్తూ.. "సిడ్నీ స్వీనీ, క్రీడల్లో మహిళలు ఇలా ఉంటారు. కండలు, కఠోర శ్రమ, చెమట, రక్తం, కన్నీళ్లు.. ఇదీ మా రూపం" అంటూ ఘాటుగా వ్యాఖ్యానించింది. అమెరికా మాజీ జిమ్నాస్ట్ గ్రేసీ క్రామర్, చైనీస్-జర్మన్ రగ్బీ ప్లేయర్ సోఫీ ఫెల్లా కూడా ఈ యాడ్‌ను తీవ్రంగా విమర్శించారు. క్రీడాకారిణుల విజయాల కన్నా వారి శరీరాలకే ప్రాధాన్యం ఇస్తున్నారని, ఇది అగౌరవపరిచే చర్య అని వారు అభిప్రాయపడ్డారు. ఈ విమర్శలపై నోవిగ్ సంస్థ గానీ, సిడ్నీ స్వీనీ ప్రతినిధులు గానీ ఇంకా స్పందించలేదు. అయితే, వారాంతంలో సిడ్నీ స్వీనీ 'ఈఎస్‌పీఎన్ మ్యాగజైన్'కు చెందిన 'బాడీ ఇష్యూ' పాత కవర్ ఫొటోలను పోస్ట్ చేశారు. గతంలో కూడా అథ్లెట్లు నగ్నంగా, సెమీ-న్యూడ్‌గా పోజులిచ్చిన సందర్భాలను ఆమె పరోక్షంగా గుర్తు చేశారు. మొత్తంమీద ఈ యాడ్ క్రీడారంగంలో మహిళల ప్రాతినిధ్యం, వారిని చిత్రీకరిస్తున్న తీరుపై మరోసారి పెద్ద చర్చకు దారితీసింది.

హాలీవుడ్ నటి సిడ్నీ స్వీనీ యాడ్‌పై మహిళా అథ్లెట్ల విమర్శలు.

క్రీడల్లో మహిళలను లైంగిక వస్తువుగా చూపించారని ఆరోపణ

మా కండలు, కన్నీళ్లే మా రూపమంటూ అథ్లెట్ల ఘాటు స్పందన.

'నోవిగ్' సంస్థ కోసం చేసిన ప్రకటనతో రాజుకున్న వివాదం.

విమర్శలపై ఇంకా స్పందించని సిడ్నీ స్వీనీ, సంస్థ.

# కెరీర్‌లోనే అత్యంత కీలక పాత్రలో రష్మిక.. ఎం.ఎస్. సుబ్బులక్ష్మి బయోపిక్ ఖరారు

రేపు చెన్నైలో ఘనంగా ప్రారంభోత్సవం.

ముఖ్య అతిథిగా హాజరుకానున్న నటుడు కమల్ హాసన్.

గౌతమ్ తిన్ననూరి దర్శకత్వం.

అనిరుధ్ రవిచందర్ సంగీతం.

నిర్మాతలుగా అల్లు అరవింద్, బన్నీ వాస్, రాక్‌లైన్ వెంకటేశ్.




స్టార్ హీరోయిన్ రష్మిక మందన్న తన కెరీర్‌లోనే ఒక ప్రతిష్ఠాత్మకమైన ప్రాజెక్టును దక్కించుకున్నారు. దిగ్గజ కర్ణాటక సంగీత విద్వాంసురాలు, భారతరత్న ఎం.ఎస్. సుబ్బులక్ష్మి జీవిత కథ ఆధారంగా తెరకెక్కుతున్న బయోపిక్‌లో ఆమె ప్రధాన పాత్ర పోషించనున్నట్లు అధికారికంగా ఖరారైంది. 'ఎం.ఎస్. – ఎ లెగసీ ఆన్ స్క్రీన్' అనే టైటిల్‌తో ఈ సినిమా ప్రేక్షకుల ముందుకు రానుంది. నటిగా రష్మిక కెరీర్‌లో ఇది ఒక మైలురాయిగా నిలిచిపోతుందని భావిస్తున్నారు. ఈ చిత్రం ప్రారంభోత్సవాన్ని రేపు (సెప్టెంబర్ 16న) ఎం.ఎస్. సుబ్బులక్ష్మి 110వ జయంతిని పురస్కరించుకుని చెన్నైలో ఘనంగా నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమానికి ప్రముఖ నటుడు కమల్ హాసన్ ముఖ్య అతిథిగా హాజరవుతారని చిత్రబృందం ప్రకటించింది. ఈ సందర్భంగా ఇండియన్ కోరల్ ఎన్‌సెంబుల్ బృందం, సుబ్బులక్ష్మి ఆలపించిన కొన్ని అజరామర గీతాలతో సంగీత నివాళి అర్పించనుంది. 'జెర్సీ' చిత్రంతో జాతీయ స్థాయిలో గుర్తింపు పొందిన గౌతమ్ తిన్ననూరి ఈ బయోపిక్‌కు దర్శకత్వం వహిస్తుండగా, స్టార్ కంపోజర్ అనిరుధ్ రవిచందర్ సంగీతం అందిస్తున్నారు. టాలీవుడ్ అగ్ర నిర్మాతలు అల్లు అరవింద్, బన్నీ వాస్‌లతో కలిసి ప్రముఖ నిర్మాత రాక్‌లైన్ వెంకటేశ్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఈ పాత్ర కోసం చిత్రబృందం మొదట సాయి పల్లవి, రుక్మిణి వసంత్ వంటి నటీమణులను పరిశీలించింది. అయితే, ఇతర ప్రాజెక్టుల కారణంగా సాయి పల్లవి ఈ అవకాశం వదులుకున్నట్లు సమాచారం. అనంతరం నిర్వహించిన స్క్రీన్ టెస్టులో రష్మికను ఈ పాత్రకు ఎంపిక చేశారు. భారతరత్న పురస్కార గ్రహీత అయిన ఎం.ఎస్. సుబ్బులక్ష్మి, కేవలం శాస్త్రీయ సంగీతానికే పరిమితం కాలేదు. ఆమె 'సేవాసదనం', 'శకుంతలై', 'సావిత్రి', 'మీరా' వంటి చిత్రాల్లో నటించి నటిగా కూడా తనదైన ముద్ర వేశారు. అలాంటి గొప్ప వ్యక్తి పాత్రను పోషించడం రష్మికకు నటిగా అతిపెద్ద సవాల్ అని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ఇక, రష్మిక నటిస్తున్న ఇతర సినిమాల విషయానికొస్తే.. యాక్షన్ థ్రిల్లర్ 'మైసా' నవంబర్ 27న విడుదల కానుండగా, విజయ్ దేవరకొండ సరసన నటిస్తున్న పాన్-ఇండియా యాక్షన్ డ్రామా 'రణబాలి' అక్టోబర్ 16న ప్రేక్షకుల ముందుకు రానుంది.

# ఆనంద్ దేవరకొండతో రిలేషన్ లో ఉందనే వార్తలపై వైష్ణవి చైతన్య క్లారిటీ

టాలీవుడ్ యంగ్ హీరో ఆనంద్ దేవరకొండ, హీరోయిన్ వైష్ణవి చైతన్యలు రిలేషన్ లో ఉన్నారంటూ సోషల్ మీడియాలో వార్తలు చక్కర్లు కొడుతున్నాయి. బ్లాక్‌బస్టర్ చిత్రం 'బేబి'తో పాటు 'ఎపిక్'లో కలిసి నటించిన ఈ జోడీ రీల్ లైఫ్ కెమిస్ట్రీ చూసి, వీరిద్దరూ రియల్ లైఫ్ లోనూ ప్రేమలో ఉన్నారని, త్వరలోనే పెళ్లి పీటలు ఎక్కబోతున్నారంటూ సోషల్ మీడియాలో జోరుగా ప్రచారం సాగుతోంది. ఈ డేటింగ్ రూమర్లపై తాజాగా ఒక ఇంటర్వ్యూలో స్పందించిన వైష్ణవి చైతన్య, తమ మధ్య ఎలాంటి రొమాంటిక్ రిలేషన్‌షిప్ లేదని తేల్చి చెప్పింది. తామిద్దరం మంచి కో-స్టార్స్ మాత్రమే కాకుండా ఆత్మీయ స్నేహితులమని తెలిపింది. ఇదే సమయంలో ఆనంద్ దేవరకొండ పెళ్లి ప్రణాళికల గురించి మాట్లాడుతూ... రాబోయే మూడేళ్లలో వివాహం చేసుకుంటానని చెప్పాడు. అయితే తనకు మాత్రం ఇప్పట్లో వివాహం ఆలోచన లేదని, కేవలం సినిమాలపైనే దృష్టి సారిస్తానని వైష్ణవి స్పష్టం చేసింది.



Printed, Published and Owned by GATTU MAHESH, Printed at M R PUBLICATIONS, # 6-3-1880, Vanasthalipuram, Rangareddy, Telangana, 500070, EDITOR: GATTU MAHESH, JANAMVOICE PUBLICATIONS, 2-80/A, VILL: ADAVISRIRAMPUR, MANDAL: MUTHARAM, DIST: PEDDAPALLI, TELANGANA , 505184. PRGI NO: TGTEL/26/A0383, CELL: 8008398069, MAIL ID: janamvoicedaily@gmail.com